http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

గురువారం 27 మార్చి 2025

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

**విలేకరులు కావలెను**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828



# ఆ ముగ్గురిలో ఎవరు?

- బీజేపీ స్టేట్ చీఫ్ ఎంపిక ఇప్పటికే తుది దశకు చేరుకుంది.
- పార్టీ చీఫ్ పేరును ప్రకటించడానికి బీజేపీ హైకమాండ్ సిద్ధమైంది.
- చీఫ్ పేరుపై జాతీయ నాయకత్వం ఓ అంచనాకు వచ్చినట్టు తెలుస్తోంది
- రాష్ట్రంలో రోజు రోజుకీ బీజేపీ బలపడుతుండడంతో ఆ పార్టీ హైమాండ్ తెలంగాణపై స్పెషల్ ఫోకస్
- అధ్యక్షుడిని ఆచితూచి ఎంపికచేయాలనే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం

హైదరాబాద్

తెలంగాణ బీజేపీకి రేపో, మాపో కొత్త చీఫ్ బాధ్యతలు చేపట్టనున్నారు. బీజేపీ స్టేట్ చీఫ్ ఎంపిక ఇప్పటికే తుది దశకు చేరుకుంది. పార్టీ చీఫ్ పేరును ప్రకటించడానికి బీజేపీ హైకమాండ్ సిద్ధమైంది. చీఫ్ పేరుపై జాతీయ నాయకత్వం ఓ అంచనాకు వచ్చినట్టు తెలుస్తోంది. రాష్ట్రంలో రోజు రోజుకీ బీజేపీ బలపడుతుండడంతో ఆ పార్టీ హైమాండ్ తెలంగాణపై స్పెషల్ ఫోకస్ పెట్టింది. ఈ క్రమంలోనే అధ్యక్షుడిని ఆచితూచి ఎంపికచేయాలనే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం.తెలంగాణలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభుత్వం ఏర్పాటుచేసేందకు కావల్సిన లక్షణాలు, అందరినీ కలుపుకుని ముందుకెళ్లడం, అన్ని ప్రాంతాలకు సుపరిచితుడై, స్థాయి, హోదా ఉన్న నాయకుడిని స్టేట్ చీఫ్ గా ఎంపిక చేయాలని పార్టీ హైకమాండ్ నిర్ణయించినట్టుగా తెలిసింది. ఈ నేపథ్యంలోనే అధ్యక్షుడి పేరు కోసం రాష్ట్రానికి చెందిన - మిగతా3లో



### ఎస్ఎల్‌బీసీ సొరంగ ప్రమాదం

## తాత్కాలిక ఎదురుదెబ్బ

- మేడిగడ్డ బ్యారేజీ, ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదంపై ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక ప్రకటన
- ఎన్డీఎస్ఏ తుది నివేదిక వచ్చాక మేడిగడ్డ బ్యారేజీ మరమ్మతులపై దృష్టి సారిస్తామన్న మంత్రి
- కాళేశ్వరం ఆనకట్టల డిజైన్, నిర్మాణం, నిర్వహణలో లోపాలు ఉన్నాయన్న మంత్రి

హైదరాబాద్

మేడిగడ్డ బ్యారేజీకి సంబంధించిన విజిలెన్స్ నివేదిక అందినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఎన్డీఎస్ఏ తుది నివేదిక అందిన వెంటనే మరమ్మతులపై దృష్టి - మిగతా3లో

# ఆన్‌లైన్ బెట్టింగ్‌పై కఠిన చర్యలు



- ఆన్‌లైన్ బెట్టింగ్‌పై తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం
- స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం
- బెట్టింగ్ యాప్‌లు, ఆన్లైన్ బెట్టింగ్లపై రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా ఉండాలని నిర్ణయం
- కఠినమైన శిక్షల కోసం చట్టాలను సవరించాల్సిన అవసరం ఉంది
- బెట్టింగ్ నేరస్తుల పట్ల ప్రభుత్వం కఠినంగా ఉంటుంది
- నేరస్థులను కఠినంగా శిక్షించడానికి ప్రతిపక్షాలు సహకరించాలి

హైదరాబాద్

ఆన్‌లైన్ బెట్టింగ్‌పై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గేమింగ్, రమ్మీ కేసులు, చర్యలకు ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ కేసులో దర్యాప్తునకు సిట్ ఏర్పాటు చేస్తున్నట్లు అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్ ప్రకటన చేశారు. బెట్టింగ్ యాప్‌లు, ఆన్లైన్ బెట్టింగ్లపై రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా ఉండాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అందుకోసం స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం వేయాలని నిర్ణయించామని.. కఠినమైన శిక్షల కోసం చట్టాలను - మిగతా3లో



## రామనవమికి పంబన్ బ్రిడ్జిని ప్రారంభించనున్న మోదీ

- తమిళనాడులోని సముద్ర తీరంలో ఉన్న చారిత్రక పంబన్ బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకోవడంతో ఆ స్థానంలో అదే పేరుతో కొత్త పంబన్ బ్రిడ్జి
- అధునాతన ఇంజనీరింగ్ అద్భుతంగా నిర్మించిన కొత్త పంబన్ బ్రిడ్జి
- వర్టికల్ లిఫ్ట్ విధానంలో భారత్‌తో నిర్మించి తొలి రైల్వే బ్రిడ్జి ఇదే కావడం విశేషం
- దేశంలోని ప్రధాన భూభాగాన్ని తమిళనాడులోని రామేశ్వరం ద్వీపానికి ఈ బ్రిడ్జి కలుపుతుంది

# పీఆర్‌పీ చికిత్స ఓ భారీ స్కామ్..

- తెలంగాణ ప్రభుత్వ, ప్రైవేటు వైద్యుల ఫిర్యాదు..
- ప్రయోజనాలు లేని పీఆర్‌పీ చికిత్సను రోగులకు సూచించడం అనైతికం
- పీఆర్‌పీ అనేది ప్లాసిబో మాత్రమే
- దీనితో కార్టిలేజ్ కణజాలాన్ని పునరుత్పత్తి చేయడం సాధ్యం కాదు



హైదరాబాద్

వైద్య ప్రయోజనాలు లేని పీఆర్‌పీ చికిత్సను రోగులకు సూచించడం అనైతికమని తెలంగాణకు చెందిన పలువురు వైద్యులు స్పష్టం చేశారు. ఇదో పెద్ద స్కామ్ అని తేల్చి చెప్పారు. ఈ విషయంపై దృష్టి సారించాలని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లోని ఆర్థోపెడిక్ సర్జన్లు తెలంగాణ వైద్య మండలికి ఫిర్యాదు చేశారు. ఉస్మానియా, గాంధీ, నిమ్స్ సహా పలు - మిగతా3లో



## లోక్ సభలో నాకు మైకు ఇవ్వడం లేదు

- నేను మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నా
- నేను మాట్లాడితే ఆయన పారిపోతున్నారు
- 'సభలో స్పీకర్ ఓం బిర్లా తాను మాట్లాడేందుకు అనుమతించడం లేదు
- కార్యకలాపాలను నిర్వహించడానికి ఇది సరైన మార్గం కాదు
- ఎలాంటి ఆధారాలు లేకుండా స్పీకర్ నా గురించి అసత్యాలు మాట్లాడుతున్నారు.

# అసెంబ్లీలో రచ్చ రచ్చ

- సీఎం రేవంత్ వ్యాఖ్యలపై దుమారం
- భూ భారతి, ధరణిపై అసెంబ్లీలో మాటల యుద్ధం
- సభ నుంచి బీఆర్ఎస్ సభ్యుల వాకౌట్..
- శాసనసభ నుంచి నిరసనలు తెలుపుతూ బయటకు వెళ్లిపోయిన బీఆర్ఎస్ సభ్యులు.
- వద్దురా నాయన కాంగ్రెస్ పాలన.. 30% పాలన అంటూ నినాదాలు.
- అసెంబ్లీ గేటు ఎంట్రన్స్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేల నిరసన



హైదరాబాద్

తెలంగాణ అసెంబ్లీలో మరోసారి గందరగోళం నెలకొంది. సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై దుమారం రేగింది. స్పీకర్ పోడియం వద్ద బీఆర్ఎస్, ఎంఐఎం నిరసనకు దిగాయి. పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఫాలో కావడం లేదని ఆందోళన చేపట్టాయి. ఎంఐఎం, బీఆర్ఎస్ నిరసనలపై మంత్రి శ్రీధర్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి అప్పుడు మాట్లాడితే ఇప్పుడు పాయింట్ ఆఫ్ ఆర్డర్‌పై నిరసన చేయడం కరెక్ట్ కాదన్నారు. నిరసనను విరమించుకోవాలి సభకు సహకరించాలి. అసెంబ్లీ నిబంధనలను ప్రశాంత్ రెడ్డి హరీష్ రావు తెలుసుకోవాలని - మిగతా3లో

# ఆ తీర్పు అమానుషం..
# సుప్రీం కోర్టు తీవ్ర వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ:** మైనర్ బాలికపై లైంగిక వేధింపుల కేసులో అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీం కోర్టు తీవ్రంగా తప్పుబట్టింది. తీర్పులోని కొన్ని విషయాలు తమనెంతో బాధించాయన్న ద్విసభ్య ధర్మాసనం.. ఈ వ్యవహారానికి సంబంధించి కేంద్రం, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాల నుంచి వివరణ కోరుతూ బుధవారం నోటీసులు జారీ చేసింది. ఈ క్రమంలో తీర్పు ఇచ్చిన జడ్జి రామ్ మనోహర్ నారాయణపైనా తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. దుస్తులను పట్టుకుని లాగటం, వక్షోజాలను తాకడం లాంటి చేష్టలు అత్యాచార నేరం కిందకు రావని అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి రామ్ మనోహర్ నారాయణ అభిప్రాయపడ్డారు. అయితే మైనర్ బాలిక లైంగిక వేధింపుల కేసులో ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ తీర్పును సుమోటోగా సర్వోన్నత న్యాయస్థానం విచారణకు చేపట్టింది. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మసీహ్ ధర్మాసనం ఈ కేసును విచారణ చేపట్టింది. ఈ నెల 17న ఓ కేసు విచారణ సందర్భంగా హైకోర్టు జడ్జి జస్టిస్ రామ్ మనోహర్ నారాయణ చేసిన వ్యాఖ్యలు న్యాయస్థానాల పట్ల గౌరవాన్ని తగ్గించేలా ఉన్నాయంటూ మేధావుల దగ్గరి నుంచి సామాన్యుల దాకా ఆందోళన వ్యక్తం చేశారు. "అలహాబాద్ హైకోర్టు తీర్పు కాపీ చదువుతుంటే బాధేస్తోంది. ఇదొక సున్నితమైన అంశం అనే పట్టింపులేకుండా తీర్పు ఇచ్చారు. ఇదేదో క్షణికావేశంలో చేసింది కూడా కాదు. తీర్పును నాలుగు నెలలపాటు రిజర్వ్ చేసి మరీ వెల్లడించారు. అంతే.. సరైన స్పృహతోనే ఈ తీర్పు వెల్లడించినట్లు స్పష్టమవుతోంది. సాధారణంగా ఇలాంటి పరిస్థితుల్లో తీర్పుపై స్టే విధించేందుకు మేం బాగా ఆలోచిస్తుంటాం. కానీ, తీర్పు కాపీలోని 21, 24, 26 పేరాలు చదివాక.. అమానుషంగా అనిపించింది. అందుకే స్టే విధిస్తున్నాం" అని సుప్రీం కోర్టు వెల్లడించింది. ధర్మాసనం వ్యాఖ్యలతో సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సైతం ఏకీభవించారు. ఈ తరుణంలో జస్టిస్ గవాయ్ కలుగజేసుకుని ఇది తీవ్రమైన అంశం. సున్నితమైన అంశంగా



భావించకుండా సదరు జడ్జి తీర్పు ఇచ్చారు. న్యాయమూర్తి వ్యాఖ్యలు అమానవీయంగా ఉన్నాయి. ఆయన గురించి ఇలా మాట్లాడుతున్నందుకు క్షమించాలి" అని తుషార్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

**అలహాబాద్ హైకోర్టు జడ్జి తీర్పుపై స్టే ఇచ్చిన సుప్రీంకోర్టు**

వీ ద విమెన్ ఆఫ్ ఇండియా అనే సంస్థ ఆందోళనలు.. బాధితురాలి తల్లి విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న సర్వోన్నత న్యాయస్థానం సుమోటోగా కేసు దర్యాప్తు చేపట్టింది. అయితే ఆసక్తికరమైన అంశం ఏంటంటే.. అలహాబాద్ హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీం కోర్టులో ఇంతకు ముందే ఓ పిటిషన్ దాఖలైంది. అయితే జస్టిస్ బేలా త్రివేది, జస్టిస్ ప్రసన్న బీ వరాలే దానిని విచారణకు స్వీకరించలేదు.

**కేసు నేపథ్యం ఇదే..**

2021 నవంబరులో.. ఉత్తరప్రదేశ్‌లోని కసగంజ్ ప్రాంతానికి చెందిన ఓ మహిళ, తన 11 ఏళ్ల కుమార్తెతో కలిసి బంధువుల ఇంటి నుంచి తిరిగివస్తోంది. అదే గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు లిఫ్ట్ పేరిట ఆ బాలికను తమతో బైక్‌లపై తీసుకొచ్చారు. మార్గమధ్యంలో ఆమెను అసభ్యంగా తాకుతూ వేధింపులకు గురిచేశారు. ఆపై అత్యాచారానికి యత్నించారు. బాలిక అరుపులు విని అటుగా వెళ్తున్నవారు రావడంతో నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు. విషయం తెలుసుకున్న బాధితురాలి కుటుంబసభ్యులు పోలీసులను ఆశ్రయించడంతో నిందితులపై కేసు నమోదు చేశారు. అనంతరం ఈ కేసు అలహాబాద్ హైకోర్టుకు చేరింది. ఇటీవల దీనిపై విచారణ జరిపిన జస్టిస్ రామ్ మనోహర్ నారాయణ్ మిశ్రా సంచలన వ్యాఖ్యలు చేశారు. మహిళ ఛాతీని తాకినంత మాత్రాన.. పైజామా తాడు తెంపినంత మాత్రాన అత్యాచార యత్నం కిందకు రాదంటూ పేర్కొన్నారు. తద్వారా నిందితులు చేసిన నేరాలు పోక్సో చట్టంలోని సెక్షన్ 18, సెక్షన్ 376 కిందకు రావని చెబుతూనే.. అదే చట్టంలోని సెక్షన్ 9/10 (తీవ్రమైన లైంగిక వేధింపులు), సెక్షన్ 354–బి (మహిళల గౌరవాన్ని దెబ్బతీసే ఉద్దేశంతో దాడి) కింద కేసులు నమోదు చేసి విచారించాలని ఆదేశించారాయన.

# అద్దెంటి కుర్రాడితో భార్య అలా..
# కట్ చేస్తే ఏడడుగుల గోతిలో..

**రోహ్‌తక్:** హర్యానాలో దారుణ ఘటన వెలుగు చూసింది. ఇంట్లో అద్దెకు ఉంటున్న వ్యక్తితో తేన భార్య వావాహేతర సంబంధం పెట్టుకుందనే కారణంగా సదరు వ్యక్తిని భర్త దారుణంగా హత్య చేశాడు. అతడు బతికి ఉండగానే ఓ పొలంలో గొయ్యి తీసి పాతిపెట్టాడు. ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. వివరాల ప్రకారం.. హర్యానాలోని రోహ్‌తక్‌లో జగ్‌దీప్ అనే వ్యక్తి హరిదీప్ ఇంట్లో అద్దెకు ఉంటున్నాడు. యోగా గురువైన హరిదీప్.. హర్యానా లోని మస్త్‌నాథ్ యూనివర్సిటీలో యోగా బోధిస్తుంటాడు. అయితే, హరిదీప్.. జగదీప్ ఇంట్లో అద్దెకు ఉంటూ.. అతడి భార్యతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. ఈ విషయం హరిదీప్‌కు తెలియడంతో ఆగ్రహంతో రగిలిపోయాడు. ఈ క్రమంలో హరిదీప్ తన స్నేహితులతో కలిసి జగ్‌దీప్‌ను కిడ్నాప్ చేశాడు. అనంతరం, హరిదీప్ బతికి ఉండగానే ఓ పొలంలో గొయ్యి తీసి పాతిపెట్టాడు. బోర్ వెల్ కోసం అని ముందుగానే కార్మికులకు చెప్పి ఏడు అడుగులు గొయ్యి తవ్వించాడు. ఇదిలా ఉండగా.. హరిదీప్ చనిపోయిన పది రోజుల తర్వాత అతడు కనిపించడం లేదంటూ పోలీసులు ఫిర్యాదు వచ్చింది. దీంతో, దర్యాప్తు చేపట్టిన పోలీసులకు వివాహేతర సంబంధం గురించి తెలిసింది. దీంతో, జగదీఫ్ కాల్ డేటా, రికార్డింగ్‌లను పరిశీలించిన తర్వాత అతని స్నేహితుడిని అదుపులోకి తీసుకున్నారు. విచారణ చేపట్టగా హత్య చేసినట్లు ఒప్పుకున్నారు. ఈ హత్య ఉదంతం గతేడాది



డిసెంబర్‌లో చోటుచేసుకోగా.. తాజాగా వెలుగులోకి వచ్చింది. హత్య జరిగిన మూడు నెలల తర్వాత మృతదేహాన్ని బయటకు తీశారు. పోస్టుమార్టం? కోసం మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించినట్టు పోలీసులు తెలిపారు. ఈ ఘటనతో సంబంధం ఉన్న వారిని అరెస్ట్ చేస్తామన్నారు. ఇక, తాజాగా ఈ ఘటన బయటకు రావడంతో స్థానికంగా హాట్ టాపిక్‌గా మారింది.

# రాణా సంగపై వ్యాఖ్యలు..
# సమాజ్‌వాదీ ఎంపీ నివాసంపై కర్ణిసేన దాడి

**ఆగ్రా:** రాజ్‌పుత్ పాలకుడు రాణా సంగపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ రామ్జీలాల్ సుమన్ పై కర్ణిసేన కార్యకర్తలు కన్నెర్ర చేశారు. ఉత్తరప్రదేశ్‌లో ఆగ్రాలో ఉన్న రామ్జీలాల్ నివాసంపై బుధవారం మధ్యాహ్నం దాడి చేశారు. కర్ణిసేన సభ్యులు బుల్డోజర్ తీసుకుని ఆయన నివాసానికి చేరుకోవడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. దీనికిముందు, రాణా సంగాపై ఎంపీ చేసిన వ్యాఖ్యలకు అభ్యంతరం తెలుపుతూ మధ్యప్రదేశ్ సమాజ్‌వాదీ పార్టీ కార్యాలయం వెలుపల కర్ణిసేన సభ్యులు నిరసనకు దిగారు. ఎంపీ ముఖానికి నలుపురంగు పూసి, చెప్పులతో కొట్టిన వ్యక్తికి రూ.5 లక్షలు రివార్డు ఇస్తామని కూడా కర్ణిసేన రాష్ట్ర విభాగం ప్రకటించింది. కాగా, భోపాల్‌లోని తులసీ నగర్ ప్రభుత్వ క్వార్టర్‌లో ఉన్న తమ పార్టీ కార్యాలయంపై నిరసనకారుల దాడిని ఎస్పీ మధ్యప్రదేశ్ యూనిట్ ఖండించింది. కార్యాలయం వెలుపల ఉన్న పార్టీ బ్యానర్లు, పోస్టర్లు ధ్వంసం చేసినట్టు చెప్పింది. టీటీ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్‌చార్జి



సుంధీర్ అర్జారియా మాట్లాడుతూ, సమాజ్‌వాదీ పార్టీ కార్యాలయం వెలుపల కార్యకర్తలు దిష్టిబొమ్మను తగులబెట్టినట్టు చెప్పారు. బ్యానర్లు, పోస్టర్లు ధ్వంసం ఏమీ జరగలేదని, చిన్నపాటి నిరసన మాత్రమే తెలిపారని, కేసు ఏమీ పెట్టలేదని చెప్పారు. ఉదయం 7.15 గంటలకు నిరసనకారులు దాడికి పాల్పడినట్టు సమాజ్‌వాదీ పార్టీ జాతీయ ప్రతినిధి యష్ భారతీయ తెలిపారు.

**రాణా సంగపై రామ్జీలాల్ సుమన్ ఏమన్నారు?**


ఈనెల 21న రాజ్యసభలో రామ్జీలాల్ సుమన్ మాట్లాడుతూ, రాజ్‌పుత్ పాలకుడు రాణా సంగను 'దేశద్రోహి' అని విమర్శించారు. భారతీయ ముస్లింలు బాబర్‌ను ఆదర్శంగా భావించరని, అసలు ఇబ్రహీం లోడిని ఓడించడానికి బాబర్‌ను భారతదేశానికి ఆహ్వానించనది మేవార్ పాలకుడేనని అన్నారు. అలాంటి రాణా సంగను హిందువులు ఎందుకు విమర్శించరని ప్రశ్నించారు. ముస్లింలను బాబర్ వారసులని పిలిస్తే హిందువులు 'దోశద్రోహి' రాణా సంగ వారసులు అయి ఉండాలన్నారు. ఆయన వ్యాఖ్యలపై హిందూ సంస్థలు తీవ్ర నిరసన తెలిపాయి. తమ పార్టీ ఎంపీ వ్యాఖ్యలను ఆ పార్టీ సుప్రీం అఖిలేష్ యాదవ్ సమర్థిస్తూ, చరిత్రలోని ఒక అంశాన్నే ఎంపీ ప్రస్తావించారని, చరిత్రను తామేమీ రాయలేదని అన్నారు.

## 'లోక్ సభలో నాకు మైకు ఇవ్వడం లేదు'



**ఢిల్లీ:** కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నా స్పీకర్ మైక్ ఇవ్వడం లేదు. నేను మాట్లాడితే ఆయన పారిపోతున్నారని' ఎద్దేవా చేశారు. లోక్‌సభలో తన ప్రసంగంపై రాహుల్ గాంధీ మీడియాతో మాట్లాడారు. 'సభలో స్పీకర్ ఓం బిర్లా తాను మాట్లాడేందుకు అనుమతించడం లేదని, కార్యకలాపాలను నిర్వహించడానికి ఇది సరైన మార్గం కాదని అన్నారు. 'ఏం జరుగుతుందో నాకు తెలియదు. నాకు మాట్లాడే అవకాశం ఇవ్వమని ఆయన్ని అభ్యర్థించాను. కానీ అతను (స్పీకర్) పారిపోయాడు. ఇది సభను నడపడానికి మార్గం కాదు. ఎలాంటి ఆధారాలు లేకుండా స్పీకర్ నా గురించి అసత్యాలు మాట్లాడుతున్నారు. సభను వాయిదా వేస్తున్నారు. ఇదంతా ఎందుకు. ప్రతిపక్ష నాయకుడికి సభలో ప్రసంగించడానికి అవకాశం ఇవ్వడమే ఈ సమావేశం ఉద్దేశ్యం. నేను లేచి నిలబడినప్పుడల్లా నాకు మాట్లాడేందుకు అనుమతి ఇవ్వడం లేదు. మేం ఏం చెప్పాలని అనుకుంటున్నామో అది చెప్పాలి. అందుకు మైక్ ఇవ్వాలి కదా. ఇవ్వడం లేదు. నేను ఏం చేయలేదు. నిశ్శబ్దంగా కూర్చున్నాను. అరె ఒక్క మాట కూడా మాట్లాడలేదు. 7–8 రోజులుగా నాకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదు. లోక్‌సభలో ప్రతిపక్షానికి అవకాశం ఇవ్వకుండా ఉండేందుకు కుట్ర జరుగుతోంది. ఆ రోజు కూడా అంతే ప్రధాని మోదీ కుంభమేళా గురించి మాట్లాడారు. ఆ సమయంలో నేను నిరుద్యోగం గురించి ప్రధాని మోదీని ప్రశ్నించాలని అనుకున్నాను. కానీ నాకు అనుమతి ఇవ్వలేదు. స్పీకర్ విధానం ఏంటో నాకు తెలియదు. కానీ మమ్మల్ని మాట్లాడటానికి అనుమతించడం లేదు. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధం' అని రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు.

## రామనవమికి పంబన్ బ్రిడ్జిని ప్రారంభించనున్న మోదీ



**న్యూఢిల్లీ:** ఏప్రిల్ 6వ తేదీ శ్రీరామ నవమి సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రామేశ్వరంలోని రామనాథస్వామి ఆలయం సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొంటారు. అధునాతన ఇంజనీరింగ్ అద్భుతంగా నిర్మించిన కొత్త పంబన్ బ్రిడ్జి ని ప్రారంభిస్తారు. తమిళనాడులోని సముద్ర తీరంలో ఉన్న చారిత్రక పంబన్ బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకోవడంతో ఆ స్థానంలో అదే పేరుతో కొత్త పంబన్ బ్రిడ్జిని నిర్మించారు. ఆధునిక ఇంజనీరింగ్‌తో ప్రజలను, ప్రదేశాలను అనుసంధానిస్తూ వర్టికల్ లిఫ్ట్ విధానంలో భారత్‌తో నిర్మించి తొలి రైల్వే బ్రిడ్జి ఇదే కావడం విశేషం. వేగం, భద్రత, ఆవిష్కరణల కోసం రూపొందించిన బ్రిడ్జి ఇందంటూ రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఇటీవల ఆ ఫోటోలను విడుదల చేశారు. దేశంలోని ప్రధాన భూభాగాన్ని తమిళనాడులోని రామేశ్వరం ద్వీపానికి ఈ బ్రిడ్జి కలుపుతుందని ఆయన తెలిపారు. ఈ వంతన మధ్యలో భారీ ఓడలు వచ్చినప్పుడు తెరుచుకునేలా ప్రత్యేక గేట్లు కూడా ఏర్పాటు చేశారు. కాగా, కొత్త పంబన్ బ్రిడ్జి ప్రారంభం కాగానే పాత వంతెనపై రాకపోకలు నిలిచిపోనున్నాయి. ఈ ప్రాజెక్టుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2019 నవంబర్‌లో శంకుస్థాపన చేశారు. 2020 ఫిబ్రవరిలో నిర్మాణం ప్రారంభమైంది. కోవిడ్ కారణంగా జాప్యం చోటచేసుని ఏప్రిల్‌లో ప్రారంభానికి ముస్తాబవుతోంది.

## అస్సలు భయపడడు..
## కునాల్ కామ్రాపై సంజయ్ రౌత్



**ముంబై:** అనుచిత వ్యాఖ్యల వివాదంలో చిక్కుకున్న స్టాండప్ కమెడియన్ కునాల్ కామ్రాకు శివసేన (యూబీటీ) నేత సంజయ్ రౌత్ బాసటగా నిలిచారు. కామ్రా ఎలాంటి బెదిరింపులు భయపడే వ్యక్తికాదని అన్నారు. కామెడీ షోలో ఉప ముఖ్యమంత్రిని ఏక్‌నాథ్ షిండేను ద్రోహిగా కామ్రా పోల్చడంతో పాటు 'దిల్ తో పాగల్ హై' అనే హిందీ పాటలోని చరణాలను మహారాష్ట్ర రాజకీయాలకు అనుగుణంగా పేరడీ చేసి పాడటం వివాదానికి కారణమైంది. దీంతో హాబిటాట్ స్టూడియోపై శివసేన కార్యకర్తలు విరచుకుపడి ధ్వంసానికి పాల్పడ్డారు. ఈ క్రమంలో తనను చంపుతామంటూ సుమారు 500 బెదిరింపు కాల్స్ వచ్చినట్టు కామ్రా చెబుతున్నారు.

**ఆయన లొంగడు..** ఈ వివాదంపై సంజయ్ రౌత్ స్పందిస్తూ.. "కునాల్ కామ్రాను ఎవరు బెదిరిస్తున్నారో నాకు తెలియదు. కామ్రా చాలా ఏళ్లుగా నాకు తెలుసు. ఆయన బెదిరింపులకు భయపడే కళాకారుడు కాదు. ఆయన లొంగిపోయే ప్రసక్తే లేదు. తలవంచడం, భయపడటం కంటే ప్రాణాలివ్వడానికే ఇష్టపడతాడు. బెదిరింపులకు పాల్పడే వారు మాత్రం ఎల్లకాలం బెదిరిస్తూ పోలేరు"అని అన్నారు. వ్యక్తిగత దాడులకు పాల్పడటం భావ ప్రకటనా స్వేచ్ఛ కాదని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ చేసిన వ్యాఖ్యలపై రౌత్ స్పందిస్తూ, జనం ఏది పడితే అది మాట్లడటం భావ ప్రకటనా స్వేచ్ఛ కాదనే విషయంలో యోగితో తాను ఏకీభవిస్తానని అన్నారు. "అయినా కామ్రా ఏమన్నారు? ఆయన ఎవరి పేరునూ ప్రస్తావించ లేదు. మహారాష్ట్రలోని పరిస్థితులను హాస్య ధోరణిలో చెప్పారు. నేను కూడా తరచు కుమార్ విశ్వాస్, సురేంద్ర శర్మ కవిత్వాలు చదువుతాను. వాళ్ల రచనల్లోనూ సెటైర్ ఉంటుంది. కామ్రా వ్యాఖ్యల పేరుతో ఆస్తులను ధ్వంసం చేయడం మాత్రం మాత్రం సమర్ధనీయం కాదు" అని సంజయ్ రౌత్ అన్నారు. కామ్రా వివాదాస్పద వ్యాఖ్యలపై ఎఫ్ఐఆర్ నమోదు కావడంతో ఆయనను విచారణ అధికారి ముందుకు హాజరుకావాలని ముంబై పోలీసులు మంగళవారం నోటీసులు ఇచ్చారు. అయితే తనకు వారం రోజులుగా ఇవ్వాల్సిందిగా ఆయన అభ్యర్థించారు. ఆ విజ్ఞప్తిని ముంబై పోలీసులు బుధవారంనాడు తోసిపుచ్చుతూ

# అసెంబ్లీలో రచ్చ రచ్చ.

-మొదటిపేజీ తరువాయి

శ్రీధర్‌బాబు అన్నారు. మాజీ మంత్రి హరీష్‌రావు అసెంబ్లీ బయట మీడియాతో మాట్లాడుతూ, కోర్టులో కేసు నడుస్తుండగా సీఎం రేవంత్ సభలో మాట్లాడారని.. అది రూల్స్‌కు వ్యతిరేకమన్నారు. కోర్టులో కేసు నడుస్తుంటే.. సీఎం రేవంత్ రెడ్డి తీర్పు ఇచ్చారు. తీర్పు సుప్రీంకోర్టు ఇస్తుందా? రేవంత్ ఇస్తారా?. ముఖ్యమంత్రి తన పరిధిని దాటి ప్రివిలేజ్ కిందికి వస్తది. సీఎం వ్యాఖ్యలపై పాయింట్ ఆఫ్ ఆర్డర్ చేశాం. సీఎం వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశాం. మాకు అవకాశం ఇవ్వనందున సభ నుంచి వాకౌట్ చేశామని ఆయన పేర్కొన్నారు.

"సీఎం రేవంత్‌రెడ్డి రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడ్డారు. సీఎం వ్యాఖ్యలను సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్తాం. సూచనల కోసం మైక్ ఇవ్వాలని సీఎం సూక్తులు చెప్పారు. సూచనలు చెప్తాం.. అంటే మైక్ ఇవ్వడం లేదు. బెట్టింగ్ యాప్‌ను గతంలోనే బీఆర్ఎస్ ప్రభుత్వం రద్దు చేస్తూ జీవో ఇచ్చింది. ఈ పదిహేను నెలల్లో బ్యాటింగ్ యాప్స్‌ను అరికట్టడంలో ఈ ప్రభుత్వం విఫలమైంది. ఈ ప్రభుత్వం వచ్చాక బెట్టింగ్ యాప్స్ కారణంగా ఆత్మహత్యలు ఎక్కువ అయ్యాయి. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా ఫెయిల్ అయింది. ప్రతీ పదిహేను నిమిషాలకు ఒక హత్యాచార ఘటనలు జరుగుతున్నాయి. హైదరాబాద్‌లో 50 శాతం సీసీటీవీలు పనిచేయడం లేదు. పోలీస్ వాహనాలకు డీజిల్ కోసం ప్రభుత్వం పైసలు ఇవ్వడం లేదు" అని హరీష్‌రావు వ్యాఖ్యానించారు.

**కేటీఆర్ వ్యాఖ్యలపై దుమారం.. భట్టి ఆవేదన**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు కాంగ్రెస్ ప్రభుత్వంపై చేసిన 'కమీషన్' వ్యాఖ్యలు తెలంగాణ అసెంబ్లీలో దుమారం రేపాయి. కేటీఆర్(%ఖు=%) వ్యాఖ్యలను ఖండిస్తూ కాంగ్రెస్ సభ్యులు ఆందోళన చేపట్టారు. ఈ వ్యాఖ్యలపై మండిపడ్డ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.. క్షమాపణలు చెప్పాలని కేటీఆర్‌ను డిమాండ్ చేశారు. ఈ క్రమంలో భట్టి వ్యాఖ్యలపై బీఆర్ఎస్ ఆందోళనకు దిగడంతో సభలో గందరగోళం నెలకొంది. చివరకు కేటీఆర్ వ్యాఖ్యలను ప్యానెల్ స్పీకర్ రికార్డుల నుంచి తొలగించడంతో నిరసనగా బీఆర్ఎస్ వాకౌట్ చేసి అసెంబ్లీ బయట నిరసనలు కొనసాగించింది. తెలంగాణ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా కేటీఆర్ మాట్లాడుతూ.. "మంత్రులకు సంయమనం ఉండాలి. ప్రభుత్వ హామీలు అమలు చేయకుంటే అడుగుతాం. 30 శాతం కమిషన్ అని వాళ్ల ఎమ్మెల్యేలే అంటున్నారు" అని అనడంతో సభలో అలజడి రేగింది. కేటీఆర్ వ్యాఖ్యలపై ఉపముఖ్యమంత్రి భట్టి స్పందిస్తూ.. ప్రభుత్వంపై విమర్శలు చేయడం తగదన్నారు. "కమీషన్లు తీసుకున్నట్లు నిరూపించాలి. సభలో కమీషన్లపై ఆధారాలతో చూపించాలి. కేటీఆర్ ఆధారాలు నిరూపించకపోతే క్షమాపణ చెప్పాలి.



కేటీఆర్ మాట్లాడితే డెమోక్రసీ అంటున్నాడు. కానీ, ఇలా మాట్లాడతాడని ఊహించలేదు.

.. సభలో మాట్లాడేటప్పుడు ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలి. మీలాగా బరితెగించి రాజకీయాలు చేయడం లేదు. కాంట్రాక్టు బిల్లులు ఇవ్వకుండా పోయింది ఎవరు? ఇప్పుడొచ్చి అడ్డగోలుగా మాట్లాడుతున్నారా? చర్చ వాస్తవంగా జరగాలే తప్ప పక్కదారి పట్టించేలా ఉండకూడదు" అని అన్నారు. ఈ క్రమంలో.. కేటీఆర్ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలి అని ప్యానెల్ స్పీకర్‌ను కోరారు. అయితే.. భట్టి వ్యాఖ్యలను ఖండించిన బీఆర్ఎస్ సభ్యులు ఆందోళనకు దిగారు. కేటీఆర్‌ను తాను విమర్శించలేదన్న భట్టి.. ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలి అని మాత్రమే అన్నానని, అన్ పార్లమెంటరీ పదాలను ఉపయోగించలేదని భట్టి వివరణ ఇచ్చారు. అయినప్పటికీ కాంగ్రెస్, బీఆర్ఎస్ సభ్యులపోటాపోటీ నినాదాలు కొనసాగాయి. భట్టి వ్యాఖ్యలను ఖండిస్తూ బీఆర్ఎస్ సభ్యులు వాకౌట్ చేశారు. అసెంబ్లీ ఎంట్రీ 4 మెట్ల మీద కూర్చుని "వద్దు రా నాయనా ఈ 30 శాతం కమిషన్ ప్రభుత్వం" అంటూ బయట నినాదాలు చేశారు. ఈ క్రమంలో మార్షల్స్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది.

**కేటీఆర్ వ్యాఖ్యల తొలగింపు**

"కేటీఆర్ వ్యాఖ్యలతోనే ఈ గొడవ మొదలు అయింది. కేటీఆర్ వ్యాఖ్యలకు ఆవేదనతో డిప్యూటీ సీఎం మాట్లాడారు. కేటీఆర్ అన్‌పార్లమెంటరీ పదాన్ని వాడారు. వాటిని రికార్డుల నుంచి తొలగిస్తాం. సీనియర్ సభ్యులుగా ఉండి ఇలాంటి నిరసనలు చేయడం కరెక్ట్ కాదు" అని ప్యానెల్ స్పీకర్ అన్నారు.

భూ భారతి, ధరణిపై అసెంబ్లీలో మాటల యుద్ధం

తెలంగాణ అసెంబ్లీలో వాడివేడిగా మాటల యుద్ధం నడుస్తోంది. అసెంబ్లీలో ధరణి, భూ భారతి అంశంపై కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య చర్చ జరుగుతోంది. దీంతో, సభలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. సభలో నినాదాలు కొనసాగుతున్నాయి. ఈరోజు అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ధరణి, భూ భారతి అంశం చర్చకు వచ్చింది. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ..'భూములపై రైతులకు హక్కు కల్పించింది కాంగ్రెస్ పార్టీనే. భూ రక్షణ కోసం ఏదైనా జరిగింది అంటే అది కాంగ్రెస్ ప్రభుత్వాలు చేసిందే. కబ్జా కాలం ఇచ్చి పేదలకు హక్కులు ఇచ్చాం. ధరణితో పేదల భూములను బీఆర్ఎస్ లాక్కుంది. భూస్వాముల చట్టం ధరణి. లక్షల ఎకరాల భూములు వివాదంలో ఉండడానికి కారణం బీఆర్ఎస్.రైతుల హక్కులను కాల రాశారు.

పల్లా రాజేశ్వర్‌రెడ్డి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. సాయుధ పోరాట స్ఫూర్తితోనే కాంగ్రెస్ భూములపై హక్కులు కల్పిస్తూ వస్తోంది. దున్నేవాడితే భూమి కదా సాయుధ పోరాట నినాదం. ఒక్క కలం పోటుతో భూమిపై హక్కులు లేకుండా చేసిన దుర్మార్గమైన చట్టమే ధరణి. బంగాళాఖాతంలో ధరణిని వేస్తామని చెప్పాం. బంగాళాఖాతంలో వేశాం.. కొత్త చట్టం తెచ్చాం. జమాబందీ వల్ల లాభం తప్ప నష్టం లేదు. ప్రతీ సంవత్సరం రెవెన్యూ సదస్సులు నిర్వహించడం వల్ల సమస్యలు పరిష్కారం అవుతాయి.

**భూ భారతి కాదు.. భూ హారతి: పల్లా రాజేశ్వర్ రెడ్డి**

భూ భారతిపై కాంగ్రెస్ ఎన్నికలకు వెళ్తే.. మేము కూడా ధరణిపైనే ఎన్నికలకు వెళ్తాం. కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చింది భూ భారతి కాదు భూ హారతి. జమాబంది పేరుతో మరో దుకాణం తెరిచింది. ఇప్పుడు జమాబంది ఎందుకో ప్రభుత్వం చెప్పాలి.

# ఘట్ కేసర్‌కు మారనున్న గులాబీ మీటింగ్

**హైదరాబాద్ :** బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకల్ని వరంగల్ బదులు ఘట్‌కేసర్‌లో నిర్వహించాలని ఆ పార్టీ భావిస్తోంది. తొలుత వరంగల్‌లో నిర్వహిస్తారని ప్రచారం జరగడంతో ఈ మేరకు స్థానిక బీఆర్ఎస్ నేతలు వరంగల్ రింగ్ రోడ్డును ఆనుకుని ఉన్న దేవన్నపేట, కడిపికొండ సమీపంలోని భట్టుపల్లి స్థలాన్ని కూడా పరిశీలిస్తున్నారు.అనూహ్యంగా పార్టీ అధినేత కేసీఆర్ సభ నిర్వహణ స్థలాన్ని మార్చేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. మేడ్చల మల్కాజ్ గిరి జిల్లా పరిధి ఘట్ కేసర్ సమీపంలో సభ నిర్వహించేందుకు నిర్ణయించినట్లు తెలిసింది. ఈ మేరకు అక్కడి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు సభ నిర్వహణకు అనువైన స్థలాన్ని పరిశీలించాల్సిందిగా సూచించినట్లు పార్టీ నేతలు చెబుతున్నారు. సభా స్థలం మార్పుపై అధికారికంగా పార్టీ నుంచి ఎలాంటి నిర్ణయం వెలువడనప్పటికీ.. ఘట్ కేసర్ ను ఫైనల్ చేసే అవకాశం ఉందని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.బీఆర్ఎస్ (టీఆర్ఎస్) పార్టీ 2001 ఏప్రిల్ 27వ తేదీన ఆవిర్భవించగా.. పార్టీ ఏర్పడి 20 ఏళ్లు అవుతున్న సందర్భంగా 2021 నవంబర్ 29 దీక్ష దివస్ రోజున 'విజయ గర్జన సభ' పేరున భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు అప్పట్లో పార్టీ సన్నాహాలు చేసింది. ఈ మేరకు వరంగల్ నగర శివారులోని దేవన్నపేట సమీపంలో ఉన్న నిరుప్ నగర్ తండా స్థలాన్ని పరిశీలించారు. మొత్తంగా 1100 ఎకరాల్లో సభ నిర్వహించేలా ప్లాన్ వేశారు.అందులో 300 ఎకరాల్లో సభా ప్రాంగణం, నాలుగు చోట్లా 800 ఎకరాల్లో వెహికిల్ పార్కింగ్ కోసమని అంచనా వేశారు. కానీ అప్పటికే ఆ చుట్టుపక్కల మొత్తం రైతులు వరి, పత్తి, తదితర పంటలు సాగు చేసుకుంటుండగా, ఆ పొలాలన్నీ చదును చేసేందుకు ప్రయత్నించారు. దీంతో అక్కడి రైతులు తీవ్రంగా వ్యతిరేకించి, ఆందోళనలు చేపట్టారు.రోడ్డెక్కి నిరసనలు చేపట్టడంతో పాటు పొలాల వద్దే మకాం ఏర్పాటు చేసుకుని తమ భూములను చదును చేయకుండా కాపలా ఉన్నారు. అప్పటి ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు ఇలా.. ఎవరు వచ్చినా అడ్డుకుని తమ నిరసనను వెల్లగక్కారు. కాగా అప్పటికే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత రావడం, అంతలోనే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో




విజయ గర్జన సభను పార్టీ వాయిదా వేసుకోవాల్సి వచ్చింది.గతంలో విజయ గర్జన సభ రద్దు కాగా.. పార్టీ ఏర్పడి 25 ఏళ్లు అవుతున్న సందర్భంగా 2025 ఏప్రిల్ 27న నిర్వహించనున్న రజతోత్సవ సంబరాలను పార్టీ అధిష్టానం మరోసారి వరంగల్ నే ఎంచుకుంది. ఈ మేరకు కొద్ది రోజుల కిందట పార్టీ అధినేత కేసీఆర్ పార్టీ నేతలతో సమావేశమై వరంగల్ లో భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు చేయాల్సిందిగా ఆదేశించారు. దీంతో ఆ పార్టీ నేతలు దేవన్నపేట, భట్టుపల్లి ప్రాంతాల్లోని స్థలాలను పరిశీలిస్తున్నారు.అక్కడి రైతులతో మాట్లాడి స్థలాలను వెకెట్ చేయించే ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ ఇంతలోనే పార్టీ నిర్ణయం మారినట్లు తెలుస్తోంది. పార్టీ అధినేత కేసీఆర్ రజతోత్సవ సంబరాలను హైదరాబాద్ కు అతి సమీపంలో ఉన్న మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా పరిధి ఘట్ కేసర్ లో నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ఈ మేరకు అక్కడి ఎమ్మెల్యే మల్లారెడ్డికి సమాచారం అందించినట్లు సమాచారం. సభ నిర్వహణకు స్థలం పరిశీలించాల్సిందిగా సూచించడంతో మల్లారెడ్డి ఈ మేరకు ప్రయత్నాలు మొదలుపెట్టినట్లు తెలిసింది.ఓ వైపు వరంగల్ లో సభ నిర్వహణ కోసం దేవన్నపేట సమీపంలో ప్రాంతాన్ని పరిశీలిస్తుండగా, మరో వైపు ఘట్ కేసర్ పేరు అనూహ్యంగా తెర మీదకు వచ్చింది. దీంతో సభ ఎక్కడ జరుగుతుందోననే చర్చ జరుగుతోంది. హైదరాబాద్ కు దగ్గర్లో ఉన్న ఘట్ కేసర్ లో నిర్వహిస్తారా.. లేదా గతంలో వరంగల్ విజయ గర్జన సభ క్యాన్సిల్ అయ్యింది కాబట్టి వరంగల్ లోనే నిర్వహిస్తారా అనేది హాట్ టాపిక్ గా మారింది.కాగా రెండు, మూడు చోట్ల స్థలాన్ని పరిశీలించి, ఎక్కడ అనుకూలంగా ఉంటే అక్కడే సభ నిర్వహించే అవకాశం ఉంటుందని పార్టీ నాయకులు అంటున్నారు. కాగా సభ నిర్వహణ స్థలం మార్పుపై అధికారికంగా గులాబీ పార్టీ నాయకులు ఇంతవరకు స్పందించకపోవడంతో వరంగల్ లోనే సభ ఉంటుందని స్థానిక నాయకులు చెబుతున్నారు. మరి పార్టీ అధినేత సభ నిర్వహణపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో.. ఏ స్థలాన్ని ఫైనల్ చేస్తారో చూడాలి.

## ఆన్‌లైన్ బెట్టింగ్‌పై కఠిన చర్యలు

-మొదటిపేజీ తరువాయి

సవరించాల్సిన అవసరం ఉందని వెల్లడించారు. బెట్టింగ్ నేరస్తుల పట్ల ప్రభుత్వం కఠినంగా ఉంటుందని స్పష్టం చేశారు. నేరస్థులను కఠినంగా శిక్షించడానికి ప్రతిపక్షాలు సహకరించాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. గుట్కా వంటి నిషేధిత పదార్థాల సరఫరా పెరిగిందని తెలుస్తోందన్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్, రమ్మీకి ప్రచారం కల్పించినవారిని విచారించామని.. ప్రచారం చేసిన వారిని ప్రశ్నించడంతోనే సమస్య పరిష్కారం కాదన్నారు. స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ ఏర్పాటుతో అడ్డుకట్ట వేయాలని నిర్ణయించామన్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్ నేరాల్లో ఏ రకంగా భాగస్వామ్యం ఉన్నా చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

గతంలో వామన్ రావు దంపతులను నరికిచంపారని.. అయితే అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. గత సర్కార్ హయాంలో దిశ ఘటన జరిగిందన్నారు. 2020 దేశంలో మహిళలపై జరిగిన ఘటనపై నాలుగో స్థానంలో తెలంగాణ ఉందన్నారు. జూబ్లీహిల్స్ పబ్‌లో మైనర్ బాలికపై అత్యాచార ఘటనలో బీఆర్ఎస్ నేతల కొడుకులు ఉన్నారని తెలిసిందే అని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నప్పుడే పెట్టుబడులు వస్తాయన్నారు. రాష్ట్ర అభివృద్ధి జరగకుండా దురుద్దేశ్యంతో ప్రతిపక్షం ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. స్వార్థం కోసం ప్రభుత్వం మీద.. అభివృద్ధి మీద యాసిడ్ దాడి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కుట్రలు మానుకోవాలని.. విజ్ఞతతో మాట్లాడాలని హితవుపలికారు. ప్రతిపక్షాలకు సామాజిక బాధ్యత లేదా అని ప్రశ్నించారు. తెలంగాణను ఆదర్శంగా నిలపాలని చేస్తుంటే.. దురుద్దేశ్యంతో అడ్డుపడుతున్నారన్నారు. ధరల నియంత్రణలో తెలంగాణ నంబర్ వన్‌గా ఉందన్నారు. కడుపునిండా విషం పెట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నారంటూ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

కేసీఆర్ కుటుంబంలో ఉండే పోటీ రాష్ట్రానికి శాపంగా మారిందన్నారు. వారు కోరుకున్నట్లు ఎన్నికలు రావన్నది గుర్తుంచుకోవాలని తెలిపారు. కేసీఆర్ వచ్చి కలిసినా గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధిపై మాట్లాడుతానన్నారు. పద్మారావు , కృష్ణమోహన్ రెడ్డి, యాదయ్య వచ్చి కలిశారని.. మంచిని మంచి అంటాము.. చెడును చెడు అంటామని తెలిపారు. తమను బద్నాం చేస్తే మంచిది కాదన్నారు. ముసుగు తొడుక్కుని వ్యవరించవద్దంటూ హితవుపలికారు. 'మేము వివక్ష చూపము.. ఉత్తుత్తి బడ్జెట్.. ఊదరగొట్టే బడ్జెట్ మేముపెట్టలేదు. చేసిందే చెబుతాం.. చేసేదే చెబుతాం. గతంలో కాగితాల మీద బడ్జెట్ పెట్టారు. కాగ్ మొట్టికాయలు వేసినా వారు మారలేదు' అంటూ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## పీఆర్‌పీ చికిత్స ఓ భారీ స్కామ్..

-మొదటిపేజీ తరువాయి

ఆసుపత్రులకు చెందిన సుమారు 75 మంది ఆర్థోపెడిక్ సర్జన్లు టీఎమ్‌సీకి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. పీఆర్‌పీ చికిత్స ప్రభావం, రోగులకు దీన్ని సూచిస్తున్న వైనంపై తమకు ఫిర్యాదులు అందినట్టు టీఎమ్‌సీ చైర్మన్ డా.కే. మహేశ్ ధ్రువీకరించారు. గత నాలుగైదు దశాబ్దాలుగా ఉనికిలో ఉన్న పీఆర్‌పీ చికిత్స ప్రభావశీలతను రుజువు చేసే శాస్త్రపరమైన ఆధారాలేవీ లేవని వైద్యులు చెబుతున్నారు. పీఆర్‌పీ అనేది ప్లాసిబో మాత్రమేనని, దీనితో కార్టిలేజ్ కణజాలాన్ని పునరుత్పత్తి చేయడం సాధ్యం కాదని అన్నారు. పేషెంట్ల నుంచి సేకరించిన రక్తంతోనే పీఆర్‌పీ చికిత్స చేస్తారన్న విషయం తెలిసిందే. ఇందుకోసం రోగుల రక్తం నుంచి ప్లేట్‌లెట్స్ అనే కణాలను సేకరించి మళ్లీ రోగిలోని ప్రభావిత ప్రాంతంలో ఇంజెక్ట్ చేస్తారు. దీంతో, ఆ ప్రాంతంలో కణజాలం కోలుకుని, కొత్త కణజాలం పుట్టుకొచ్చి రోగి పరిస్థితి మెరుగవుతుందనేది ఈ చికిత్స వెనకున్న ప్రధాన భావన. జుట్టు రాలడాన్ని అరికట్టడానికి, కీళ్లనొప్పులకు చికిత్సగా పీఆర్‌పీని వినియోగిస్తుంటారు. అయితే, అర్హతలు లేని కొందరు ఆర్థరైటిస్‌కు చికిత్సగా పీఆర్‌పీని అనైతిక రీతిలో రోగులకు సూచిస్తున్నారని ఆర్థోపెడిక్ సర్జన్లు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇదో విప్లవాత్మక ఔషధంగా ప్రచారం కల్పిస్తున్నారంటూ అభ్యంతరం వ్యక్తం చేశారు. సెలబ్రిటీలతో తప్పుదోవ పట్టించే యాడ్స్ ఇస్తున్నారని కూడా అన్నారు. ఇవన్నీ చూసి కొందరు రోగులు అప్పులు చేసి, ఆస్తులు అమ్మి మరీ పీఆర్‌పీ చేయించుకుంటున్నారని అన్నారు. చివరకు పరిస్థితి మరింతగా దిగజారి ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.

## ఎస్ఎల్‌బీసీ సొరంగ ప్రమాదం తాత్కాలిక ఎదురుదెబ్బ

-మొదటిపేజీ తరువాయి

సారిస్తామని ఆయన స్పష్టం చేశారు. శాసనసభలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా బీజేపీ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు లేవనెత్తిన అంశాలపై మంత్రి వివరణ ఇచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఆనకట్టల రూపకల్పన, నిర్మాణం, నిర్వహణలో తీవ్రమైన లోపాలు ఉన్నట్లు ఆయన వెల్లడించారు. డీపీఆర్‌లో షీట్ పైల్స్ పేర్కొన్నప్పటికీ, నిర్మాణంలో సీకెంట్ పైల్స్ ఉపయోగించారని తెలిపారు. ఎస్ఎల్‌బీసీ సొరంగంలో జరిగిన ప్రమాదం దురదృష్టకరమని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రపంచ స్థాయి నిపుణులను భాగస్వాములను చేసి సహాయక చర్యలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన మూడు గంటల్లోనే తాను స్వయంగా అక్కడకు చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించానని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా రెండు రోజుల క్రితం పరిస్థితిని సమీక్షించి, సహాయక చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారని తెలిపారు. ఎస్ఎల్‌బీసీ సొరంగ ప్రమాదం తాత్కాలిక అవరోధమని, దీనిని పూర్తి చేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ఆయన స్పష్టం చేశారు. తమ్మిడిహట్టి ఆనకట్ట నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పునరుద్ఘాటించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ఆర్థిక, సాంకేతిక పరిశీలన ప్రస్తుతం కొనసాగుతోందని తెలిపారు. వీలైనంత త్వరగా పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. తక్కువ ఖర్చుతో, త్వరితగతిన ఎక్కువ ఆయకట్టుకు నీరందించే ప్రాజెక్టులకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని ఆయన పేర్కొన్నారు.

## ఆ ముగ్గురిలో ఎవరు..?

-మొదటిపేజీ తరువాయి



కీలక నేతలైన కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి, పార్లమెంటరీ బోర్డు సభ్యుడు లక్ష్మణ్‌లతో చర్చించి.. నామినేషనల్ వేయించాల్సిందిగా పార్టీ అధిష్టానం నిర్ణయించినట్టు సమాచారం.కేంద్ర మంత్రి శోభకారంద్లాజేను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నికకు, సంస్థాగత ఎన్నికలకు ఇంఛార్జిగా నియమించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆమె తెలంగాణ రాష్ట్రంలో పర్యటించనున్నారు. హైదరాబాద్ కు చేరుకుని హైకమాండ్ సూచించిన నాయకుడి నుంచి నామినేషన్ స్వీకరించనున్నారు. ఒక్కటే నామినేషన్ దాఖలు చేసి అధ్యక్షుడిని ఏకగ్రీవంగా ఎంపిక చేసి మోదీ నాయకత్వం అధికారికంగా ప్రకటించనుంది. ఇప్పటికే ఇదంతా పార్టీ అధిష్టానం చూసుకుంటుందని రాష్ట్ర బీజపీ కీలక నేతలు చెబుతున్నారు.అయితే బీజేపీ పార్టీ రాష్ట్రంలో రోజురోజుకీ బలపడుతుండడంతో పార్టీ కొత్త చీఫ్ గా ఎవరు ఎంపిక అయితారో అని సొంత పార్టీ నాయకులు, ఇతర పార్టీల నేతలు, కార్యకర్తలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలోనే అధ్యక్షుడి ఎంపిక ఉత్కంఠను రేపుతోంది. మామూలుగా చీఫ్ రేసులో ఎంపీలు ముందుంటారు. ఇద్దరు, ముగ్గురు మినహా మిగిలిన ఎంపీలు అందరూ తమకంటే తమకు పార్టీ చీఫ్ పోస్టు కావాలని ఆశతో ఉన్నట్టు తెలుస్తోంది. అయితే అధ్యక్ష ఎన్నిక తర్వాత కేంద్ర కేబినెట్ లోకి మరొకరికి ఛాన్స్ ఉందని సమాచారం.కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీలు ఈటల రాజేందర్, డీకే అరుణ వంటి నేతల పేర్లు టీబీజేపీ చీఫ్ రేసులో ఉన్నట్టు టాక్ వినిపిస్తోంది. అయితే తాను పార్టీ అధ్యక్ష రేసులో లేనని బండి సంజయ్ ఇప్పటికే పలు మార్లు క్లారిటీ ఇచ్చేశారు. టీబీజేపీ చీఫ్ కు సంబంధించి జాతీయ నాయకత్వం నిర్ణయం తీసుకుంటుందని ఈటల రాజేందర్ చెబుతున్నారు. ఇటీవల మూడు ఎమ్మెల్సీ స్థానాలకు పోటీ జరిగితే.. రెండు స్థానాలను బీజేపీ గెలుచుకుని మంచి రాజకీయ బలాన్ని పెంచుకుంటుంది. ఈ నేపథ్యంలోనే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాషాయ జెండా రెపరెపలాడాలని కసరత్తు చేస్తోంది. అయితే కొత్త చీఫ్ ఎవరు అయితారు.. పార్టీలో ఏమైనా మార్పులు చేర్పులు ఉంటాయా.. అనేది కూడా హాట్ టాపిక్ గా మారింది.టీబీజేపీ కొత్త చీఫ్ రేసులో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ పేరుతో పాటు మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావు పేరు కూడా షార్ట్ లిస్ట్ అయినట్టు టాక్ వినిపిస్తోంది. మరి టీబీజేపీ చీఫ్ పదవి ఎవరిని వరిస్తుందో చూడాలి.

# సంపాదకీయం

## ట్రంప్ గ్రీన్‌ల్యాండ్ ఆరాటం

గ్రీన్‌ల్యాండ్‌ను అమెరికా స్వాధీనం చేసుకోవడం తథ్యం అంటూ ట్రంప్ పదే పదే ప్రకటిస్తున్నాడు. రెండోసారి అధికారం చేపట్టగానే ఉక్రెయిన్‌లో యుద్ధాన్ని ఆపాలని, గాజాను తాము స్వాధీనం చేసుకుంటామని, పనామా జలసంధి పైన ఆధిపత్యాన్ని తామే చేపడతామని ప్రకటించాడు. ఆ యా దేశాల, ప్రజల సార్వభౌమాధికారాన్ని బేఖాతరు చేస్తూ ఇలా ఒక దేశాధినేత ప్రకటించడం అన్ని అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు విరుద్ధం. ప్రపంచ శాంతికి, సహజీవనానికి భంగకరం. ఐనప్పటికీ వాటిని పట్టించుకోకుండా ట్రంప్ వ్యవహరించడం వెనుక కారణం ఏమిటి? అమెరికా అన్న దేశం ఏర్పడిందే స్థానిక తెగలను నాశనం చేయడం, ఆక్రమించుకోవడం ద్వారా. బలవంతుడిదే రాజ్యం అన్న ఆటవిక న్యాయం అమలు చేయడం సామ్రాజ్యవాదుల స్వభావం. అయితే అమెరికా దానికొక ముసుగు తొడిగింది. దాని పేరే జాతీయ భద్రత. తాజాగా 2020లో జారీ చేసిన ఇంధన చట్టంలో దేశ భద్రతకు అవసరమైన కీలక ఖనిజాల జాబితాను ప్రకటించారు. అంటే ఆ కీలక ఖనిజాలు ఎక్కడున్నా, ఏ దేశంలో ఉన్నా వాటిని స్వాధీనం చేసుకోవడం అనేది జాతీయ భద్రత పేరుతో సమర్థించుకోడానికి అమెరికా తయారైంది. మనం మామూలుగానైతే మన దేశానికి వెలుపలి నుండి కాని, ఆంతరంగికంగా కాని ప్రమాదం ఎదురైనప్పుడు దానిని భద్రతా సమస్యగా పరిగణిస్తాం. కాని అమెరికా తీరే వేరు. భద్రతా అవసరాల పేరుతో అది ఎప్పుడైనా, ఏ దేశం మీదనైనా దాడి చేయవచ్చు, అక్కడ ఏ సంపదనైనా స్వాధీనం చేసుకోవచ్చు. బైటకు మాత్రం ప్రపంచంలోని ప్రజాస్వామ్యాన్నంతటినీ కాపాడే రక్షకుడిని తానే అన్నట్టు పోజు పెడుతుంది. ఆ పేరుతో కూడా కుట్రలు సాగిస్తుంది. అమెరికన్ కార్పొరేట్ల పరిశ్రమల ఉత్పత్తులకు కావలసిన 50 రకాల ఖనిజాలను ఆ ఇంధన చట్టంలో పేర్కొన్నారు. వాటిలో కనీసం 12 ఖనిజాలు గ్రీన్‌ల్యాండ్‌లో లభిస్తాయి. రేర్ ఎర్త్‌గా పిలిచే ఖనిజాలు టైటానియం, లిథియం వంటివి ఆధునిక పరిశ్రమల్లో ముడి పదార్థాలుగా ఉన్నాయి. ఇవేవీ అమెరికాలో లభించవు. కాబట్టి అవి ఎక్కడ లభిస్తే ఆ దేశాలతో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుని వాటిని కొనుగోలు చేయాలి. కాని అమెరికా రూటే వేరు. ఆ దేశాలనే తన నియంత్రణలోకి తెచ్చుకోడానికి, కుదరకపోతే ఆక్రమించుకోడానికి పూనుకుంటుంది. ఇప్పుడు గ్రీన్‌ల్యాండ్, ఉక్రెయిన్‌ల మీద అమెరికా దృష్టి సారించింది ఇందుకే. గ్రీన్‌ల్యాండ్ భూభాగంలో 1.5 శాతం, అంటే 35,000 చదరపు కి.మీ ప్రాంతంలో ఖనిజాల తవ్వకం, అన్వేషణ సాగుతోంది. ఆర్కిటిక్ ధృవ ప్రాంతానికి అతి దగ్గర్లో ఉంది గనుక ఎక్కువ భాగం మంచుతో కప్పబడి వుంటుంది. ధృవ ప్రాంతపు మంచు కరిగిపోవడం అంటే అది పలు ప్రకృతి వైపరీత్యాలకు దారి తీస్తుంది. అందుకే చాలా పరిమితంగానే అక్కడ ఖనిజాల వెలికితీతకు అనుమతులు ఇస్తున్నారు. గతంలో చమురు, సహజవాయువు నిక్షేపాల అన్వేషణకు అనుమతిచ్చినా, 2021 నుండి అటువంటి అనుమతులను నిలుపుచేశారు. భూతల ఉష్ణోగ్రతలు పెరిగిపోయే ప్రమాదం ఉన్నందువల్ల ఆ విధంగా నిర్ణయించారు. ఇప్పటివరకూ చేసిన అన్వేషణలను బట్టి చూస్తే గ్రీన్‌ల్యాండ్‌లో 4.4 ట్రిలియన్ల డాలర్ల విలువైన కీలక ఖనిజాల నిక్షేపాలు ఉన్నట్టు అంచనా తేలింది. అందులో 1.76 ట్రిలియన్ల విలువైన చమురు, సహజవాయువు నిక్షేపాలు ఉన్నాయి. వాటిని వెలికి తీయకుండా నిలుపు చేశారు. గతంలో అమెరికన్ కంపెనీలైన బిపి. షెవ్రాన్, షెల్ తదితర సంస్థలకు ఖనిజాల అన్వేషణకు అనుమతులు ఇచ్చారు. కాని తర్వాత పర్యావరణ రక్షణ ప్రాధాన్యత రీత్యా వాటిని పునరుద్ధరించడం మానివేశారు. ఇప్పటికీ బ్రిటన్‌కు చెందిన నాలుగు కంపెనీల కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. వాటి కాల వ్యవధి 2027తో ముగుస్తుంది. తమ ఇంధన అవసరాలను సౌర విద్యుత్తుతో తీర్చుకోడానికి గ్రీన్‌ల్యాండ్ సిద్ధపడుతోంది. ఇదే ట్రంప్ కంటగింపుకు కారణం అయింది. స్వయంగా గుత్త చమురు సంస్థల యజమాని అయిన ట్రంప్ పర్యావరణ లక్ష్యాలను పూర్తిగా వ్యతిరేకిస్తున్నాడు. కాప్ శిఖరాగ్ర సమావేశాన్ని అమెరికా పట్టించుకోలేదు. ప్రపంచంలో ఉన్న సమస్త చమురు నిల్వలనూ తన ఆధీనంలోకి తెచ్చుకోవాలని ఆరాటపడుతున్నాడు. వాస్తవానికి 1955లో అమెరికా గ్రీన్‌ల్యాండ్‌ను 100 మిలియన్ డాలర్లకు కొనేయడానికి బేరం పెట్టింది. ప్రస్తుత విలువ ప్రకారం అది 1.3 బిలియన్ డాలర్లు. అంటే గ్రీన్‌ల్యాండ్ మీద అమెరికన్ గుత్తాధిపతుల కన్ను అప్పటి నుంచీ పడిందన్నమాట. ఇక ఉక్రెయిన్ మీద అమెరికా ప్రేమకు కారణం అక్కడ అమెరికాకు కావలసిన 'కీలక ఖనిజాలు' చాలా పుష్కలంగా ఉండడమే. టైటానియం, యురేనియం, ఇల్మెనైట్ వంటి విలువైన, అరుదైన ఖనిజాల నిల్వలు ఉక్రెయిన్ భూభాగంలో ఉన్నాయి. వీటి విలువ 14.8 ట్రిలియన్ల డాలర్లు ఉంటుందని అంచనా. ఎలక్ట్రిక్ కార్ల బ్యాటరీల తయారీకి ఉపయోగించే గ్రాఫైట్ నిల్వలు అక్కడ 19 మిలియన్ టన్నులు ఉన్నాయి. 1990 వరకూ ఉక్రెయిన్ రష్యాలో అంతర్భాగంగా ఉండేది కనుక ఆ నిక్షేపాల జోలికి పోవడం సాధ్యం కాలేదు. ఆ తర్వాత రష్యాతో సన్నిహిత సంబంధాలు నెలకొల్పుకోడానికి పూనుకున్న ప్రభుత్వాన్ని కూలదోసి జెలెన్‌స్కీని అమెరికా, బ్రిటన్ ముందుకు తెచ్చి నిలబెట్టాయి. సామ్రాజ్యవాద దేశాలకు ఉక్రెయిన్‌లో ఉన్న కీలక ఖనిజసంపద తమను దాటి బైటకు పోనివ్వరాదన్న దుగ్ధ ఉంది. అందుకే రష్యాతో ఘర్షణను ఎగదోశాయి. వీళ్ళు ఈ తగువుల్ని రేగ్గొట్టుతూ వుంటే ఇంకోపక్క చైనా చల్లగా ప్రపంచంలోని రేర్ ఎర్త్ ఖనిజాల నిల్వలలో 75 శాతంపై తన పట్టు సంపాదించింది. అమెరికా ఆక్రోశం పెరిగిపోడానికి ఇది మరో కారణం. ఉక్రెయిన్-రష్యా యుద్ధం మరికొంత కాలం కొనసాగితే తాము చైనా కన్నా మరింత వెనుకబడి పోతామన్న భయం పట్టుకుంది. అందుకే యుద్ధాన్ని వెంటనే ఆపుచేయాలని జెలెన్‌స్కీని ట్రంప్ ఆదేశించాడు. యుద్ధాన్ని రెచ్చగొట్టడమైతే చేయగలిగారు కాని విరమింపజేయాలంటే అదంత తేలికైన వ్యవహారం కాదు కదా. ఎలాగో ఒకలా ఈ యుద్ధాన్ని త్వరగా ముగించి, ఆ తర్వాత ఉక్రెయిన్‌లోని ఖనిజ సంపదను చేజిక్కించుకోవాలని అమెరికా తొందరపడుతోంది. మరోపక్క బ్రిటన్, జర్మనీ తదితర దేశాలు తమ పొరుగునే ఉన్న ఉక్రెయిన్ నుండి ప్రయోజనాలు వస్తే గిస్తే తమకే ముందు దక్కాలన్న తాపత్రయంలో ఉన్నాయి. ఇంకో పక్క గ్రీన్ ల్యాండ్ జోలికి అమెరికా గనుక వస్తే "అది నాటో కూటమిలో సభ్యులైన దేశాల నడుమ యుద్ధానికి దారి తీస్తుంది" అంటూ డెన్మార్క్ పార్లమెంటు ప్రతినిధి ప్రకటించారు. అంటే యూరోపియన్ సామ్రాజ్యవాద, సంపన్న దేశాలు అమెరికా ఏకపక్ష వైఖరికి తలొగ్గడానికి సిద్ధంగా లేవని కనపడుతోంది. ఈ మొత్తం వ్యవహారంలో అమెరికా గనుక పైచేయి సాధిస్తే అది మొత్తం మానవాళి మనుగడనే ప్రమాదంలో పడవేస్తుంది. పర్యావరణానికి దిద్దుకోలేనంత హాని జరుగుతుంది. ఒకవేళ యూరప్ లోని అమెరికా మిత్రులు అమెరికా యత్నాలను అడ్డుకుంటే అది సామ్రాజ్యవాద దేశాల నడుమ ఘర్షణలను తీవ్రతరం చేస్తుంది. మొత్తం మీద ఈ వ్యవహారాన్ని ప్రపంచం

## తెలంగాణకే తలమానికమైన

# ధర్మపురి నాటక సంస్థ

తెలంగాణలోనే మొదటిదిగా, తెలంగాణకే తలమానికంగా, ధర్మపురి పుణ్య క్షేత్రంలోని శ్రీ లక్ష్మనరసింహ నాట్య మండలి గత 88 సంవత్సరాలకు పైగా, కళామత ల్లికి ఎనలేని సేవలందిస్తూ తనకంటూ ఒక ప్రత్యేకతను సంతరించుకుంది. సనాతన ఆర్ష విద్యా సభ్యతా సంస్కృతులకు నిలయమైన ఈ క్షేత్రంలో, 1936 లో ప్రారంభమైన నాటక సంస్థ 3 తరాల నటులతో పలు పౌరాణిక సాంఘిక చారిత్రక నాటకాలు - నాటికలు ప్రదర్శిస్తూ రాష్ట్రంలోని పలు ప్రాంతాలు ప్రజాభిమానాన్ని చూర గొన్నది. గోదావరి తీరస్థ ప్రాచీన తీర్థము, పుణ్య క్షేత్రము అయిన ధర్మపురి పట్టణం, వేల సంవత్సరాల నుండి ఉజ్వల సాంస్కృతిక, వైదిక, నాగరికత, కలిగివున్న క్షేత్రంగా... ఆర్ష విద్యతో పాటు, సంగీతాది లలిత కళలకు నిలయంగా వాసికెక్కింది. తెలంగాణ ప్రాంతంలో సాంస్కృతిక చైతన్యం అంతగా లేక, స్తబ్దంగా ఉన్న రోజుల్లో, స్థానికుల సహకారంతో స్థాపించబడిన నాటక సంస్థ, తెలంగాణ లోనే మొదటిదిగా నిలువ కలిగింది. ఇది ప్రారంభం అయ్యే నాటికి తెలుగు భాషకు విలువ లేని "ఉర్దూ రాజభాష"గా గల నిజాం రాష్ట్ర ప్రభుత్వం ఒక వైపు... భారతీయ సంస్కృతికి వైద్యులకు కళలకు విలువ ఇవ్వని కేంద్ర ఆంగ్ల ప్రభుత్వం మరోవైపు, అననుకూల వాతావరణం ఉండేది. అయినా స్థానికుల అభిమానం, ధనం, సేవాభావం, ఈ సంస్థకు ఊపిరి పోసాయి. కీర్తిశేషులు కాసర్ల వెంకట రాజయ్య శిక్షణలో, దర్శకత్వంలో, తొలి తరం నటులు "సతీ సావిత్రి" నాటక ప్రదర్శనతో ప్రారంభించి, అనంతర కాలంలో వెను తిరిగి చూడకుండా, సుమారు పాతిక పౌరాణిక నాటకాలు... ద్రౌపతి వస్త్రాపహరణం, భక్త ప్రహ్లాద, శ్రీకృష్ణ తులాభారం, లవకుశ, భక్త రామదాసు, సతీ సక్కుబాయి, సతీ తులసి, శ్రీకృష్ణ రాయబారం, పాండవోద్యోగం వంటి అనేక నాటకాలు ప్రదర్శించారు. ఆరోజుల్లో ఈ నటులు ప్రదర్శించని పౌరాణిక నాటకమే లేదంటే అతిశయోక్తి లేదేమో. కాకెరి లక్ష్మీ కాంత శాస్త్రి, రొట్టె చంద్రశేఖరశాస్త్రి, సంగనభట్ల మాణిక్య శాస్త్రి, తెలంగాణ త్యాగయ్య చాచం కృష్ణయ్య, జగన్నగారి విశ్వనాథశాస్త్రి లాంటి ఉద్దండులు, వారి సరసన దెమ్మ బాలకృష్ణయ్య స్త్రీ పాత్ర ధారిగా తొలి తరం నటులు బహు ప్రశంసా పాత్రులు అయినారు. నాటక సంస్థ రథసారథులలో ఒకరైన కే. వీ. కేశవులు ( రాష్ట్ర మాజీ మంత్రి), 1946 లో మంచిర్యాలలో ఆంధ్ర సారస్వత పరిషత్తు మహా సభలలో, శ్రీకృష్ణ తులాభారం నాటకాన్ని ప్రదర్శింప చేయగా, సురవరం ప్రతాపరెడ్డి, మాడపాటి హనుమంతరావు, స్థానం నరసింహా రావు, నార్ల వెంకటేశ్వరరావు వంటి ప్రముఖులు నాటకాన్ని కాంచి, బహుథా ప్రశంసించారు. తర్వాత కాలంలో దేవులపల్లి రామానుజరావు, కాళోజీ నారాయణరావు, పివి నరసింహారావు, స్థానం నరసింహారావు లాంటి మేధావుల ప్రశంసా పాత్రమైంది. స్థానిక దైవం లక్ష్మీ నరసింహ బ్రహ్మోత్సవాలలో, ప్రత్యేక ఓపెన్ థియేటర్ లో ప్రదర్శిత నాటకాలకు జనం టిక్కెట్టు కొని మరీ చూసేవారు. ఆ రోజుల్లోనే సొంత నాటక ప్రదర్శన శాల ఉండేది. రకరకాల సీనరీ పరదాలు, మేకప్ సామగ్రి, గదలు, కిరీటాలు, ఉయ్యాలలు, నిచ్చెనలు, ఫైర్ వర్క్స్, వగయిరా సకల హంగులతో అట్టహాసంగా ఉండేది. మొదటి తెరపై




భారతమాత చిత్రపటం కలిగి ఉన్న ఈ సంస్థ ఆ రోజుల్లో పెద్ద సాహసమే చేసింది. ఎందుకంటే ఇది రాజ ద్రోహం కిందకు వచ్చేది. ఫైర్ వర్క్స్ లో యముని రాక, నారదుని మబ్బుల్లో ప్రయాణం, శిశుపాలుని శిరచ్ఛేదం, ప్రహ్లాదుని అగ్నిగుండంలో వేయడం, ద్రౌపదికి కృష్ణుడు చీరలు అందించడం, వంటి ఎన్నో అద్భుతాలను కశోజ్జల శివరామయ్య పర్యవేక్షణలో చూపారు. రెండవ తరం నటులు దశాబ్దకాలం ప్రదర్శన ఇవ్వగా, నాటి సీనియర్ నాయకులు దాద గారి కిషన్ రావు నిర్వహణలో, సంస్కృతాంధ్ర డిగ్రీ కళాశాలకు ప్రారంభ నిధుల సేకరణ గావించారు. గయోపాఖ్యానం నాటకం తెలంగాణ లోని చాలా ప్రాంతాల్లో రొట్టె విశ్వనాథశాస్త్రి, గుండయ్య శాస్త్రి, పెండ్యాల శంకర్, ఓజ్జల రామచంద్రం, నరసింహ చారి, గుండి హనుమాన్లు, భోగం పురుషోత్తం, కొరిడె నరహరి వంటి మేటి నటులతో ప్రదర్శించారు. మూడవ తరంలో పౌరాణిక నాటకాలతో పాటు వీరపాండ్య కట్ట బొమ్మన, వీర కాపయ, నాగమ నాయకుడు లాంటి చారిత్రక నాటకాలు పెక్కు సాంఘిక నాటకాలు ప్రదర్శనలను కొనసాగిస్తున్నారు. 1984 లో జిల్లా కలెక్టర్ కె ఎస్ శర్మ, 1991 లో కలెక్టర్ బన్వర్ లాల్ ఆహ్వానం మేరకు, వారి సమక్షంలో కరీంనగర్ కళాభారతిలో ప్రదర్శనలిచ్చి బహుమతులు అందుకున్నారు. 1989 లో తెలుగు విశ్వ విద్యాలయం నిర్వహించిన, సాంప్రదాయ పద్య నాటక పోటీలలో సూర్యాపేటలో "కట్టబొమ్మన" ప్రదర్శించారు. 2016లో వరంగల్ లో, వేణుమాధవ్ ఆడిటోరియంలో... అనంతరం హైదరాబాదులోని రవీంద్ర భారతిలో.. ప్రదర్శన ఇవ్వడం జరిగింది. నిధులు ప్రోగు చేసి సొంత సామగ్రిని సమకూర్చు కున్నారు. ప్రస్తుత నటులలో కొందరు వీడియో, చలన చిత్రాలలో అవకాశాలు పొందారు. విద్యావేత్త విశ్రాంత ప్రాచార్యులు డాక్టర్ సంగనభట్ల నరసయ్య, బహుముఖ ప్రజ్ఞాశాలి, నటులు కొరిడె నరహరిశర్మ, కాకెర్ల దత్తాత్రేయ, ఎస్ రామకృష్ణయ్య, మునిగాల కిషన్ తదితరులు చారిత్రక నటులుగా మిగుల గుర్తింపు పొందారు. 1993 లో తెలుగు యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ పేర్వారం జగన్నాథం ద్వారా నిధులు పొంది, స్వర్ణోత్సవాలు జరిపి, గయోపాఖ్యానం నాటకం ప్రదర్శించి ముఖ్య అతిథిగా విచ్చేసిన సినీ దర్శకులు దివంగత బి. ఎస్. నారాయణ చేత కళాకారులకు సన్మానాలు చేయించారు. సావనీర్ విడుదల చేశారు. 1955 లో ఈ సంస్థ కళాకారులకు ఆంధ్ర నాటక పరిషత్తు 1983 లో ఆంధ్ర ప్రదేశ్ నాటక అకాడమీ కాకర్ల లక్ష్మీకాంత శాస్త్రికి, పెండ్యాల సీతారాములకు ఘనంగా సత్కారం చేశాయి. స్థానిక డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ నర్సయ్య నాటక రంగంలో చేసిన కృషికి గుర్తింపుగా గ్రామీణ కళా జ్యోతి అవార్డు లభించింది. నలుగురు వృద్ధ కళాకారులకు గత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెన్షన్ పథకాలను మంజూరు చేసింది. ఎనిమిదిన్నర దశాబ్దాలకు పైగా కళామ తల్లికి సేవ చేస్తూ సాంప్రదాయక పద్య నాటకాలను బ్రతికిస్తున్న అపురూప అరుదైన నాట్యమండలి 2017 ఏప్రిల్ 2,3 తేదీలలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కే.వీ. రమణాచారి, నాటి ప్రభుత్వ చీఫ్ విప్, మాజీ రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్, బీసీ కమిషన్ చైర్మన్ బీ. ఎస్.రాములు తదితర ప్రముఖులు హాజరు కాగా, 80 వసంతాల వేడుకలు ఘనంగా నిర్వహించు కున్నారు. ప్రస్తుతం నరహరి శర్మ ఆధ్వర్యంలో, నర్సయ్య పర్యవేక్షణలో, దత్తాత్రి నిర్వహణలో, రామకిష్టయ్య, చంద్రమౌళి, వెంకట రమణ, కిశోర్, మహేందర్, సురేశ్, బాలకృష్ణ, శేఖర్, నర్సింహమూర్తి, జన్మంచి నరసయ్య, వంశీ కృష్ణ, నరహరి, అమర్, అనిల్, రాజగోపాల్, విజయ్, శ్రీనివాస్, రాంకిషన్, సంజీవ్, సురేందర్, పుల్లయ్య శాస్త్రి లకు తోడు కాకెరి అరుణ, సంగనభట్ల ప్రతిభ తదితరులు స్త్రీ పాత్రలను పోషిస్తూ, పౌరాణిక చారిత్రక నాటకాల ప్రదర్శనలను కొన సాగిస్తున్నారు.

# కొత్త శకానికి నాంది యూరీ గగారిన్



యూరీ అలెక్సియేవిచ్ గగారిన్ ఒక సోవియట్ పైలట్, వ్యోమగామి, ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన అంతరిక్ష యాత్రికుడు. 1961 ఏప్రిల్ 12న, వోస్టోక్ 1 అనే అంతరిక్ష నౌకలో ప్రయాణించి, భూమిని ఒకసారి పరిభ్రమించిన మొదటి మానవుడిగా చరిత్ర సృష్టించాడు. ఈ ఘనత అతన్ని అంతర్జాతీయంగా ఒక మహావ్యక్తిగా నిలిపింది. అంతరిక్ష పరిశోధనలో ఒక కొత్త శకానికి నాంది పలికిన గగారిన్, మానవ జాతికి సరికొత్త దిశను చూపించాడు.యూరీ గగారిన్ 1934, మార్చి 9న, సోవియట్ యూనియన్‌లోని రష్యాలోని స్మోలెన్స్క్ ప్రాంతంలోని క్లుషినో అనే చిన్న గ్రామంలో జన్మించాడు. ఆయన తండ్రి అలెక్సీ గగారిన్ ఒక పెదకారు (కార్పెంటర్), తల్లి అన్నా గగారినా ఒక పాల ఉత్పత్తి కార్మికురాలు. గగారిన్ బాల్యం సామాన్యమైనదే అయినా, రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో నాజీ ఆక్రమణ వల్ల ఆయన కుటుంబం తీవ్రంగా ప్రభావితమైంది. యుద్ధం తర్వాత, ఆయన విద్యను కొనసాగించి, ఓడ నిర్మాణ విద్యనభ్యసించేందుకు మాస్కోకు వెళ్లాడు. అక్కడే ఆయన విమానయానంపై ఆసక్తి కలిగి, ఒక వైమానిక క్లబ్‌లో చేరి తన మొదటి పాఠాలను అభ్యసించాడు. ఇది ఆయనను పైలట్‌గా మారే దిశగా నడిపించింది.1955లో, గగారిన్ సోవియట్ వైమానిక దళంలో చేరి, "ఒరేన్‌బర్గ్ పైలట్ స్కూల్"లో శిక్షణ పొందాడు. 1957లో, మిగ్-15 యుద్ధ విమానాన్ని నడిపే అర్హత పొందాడు. అదే సంవత్సరం, వలెంటినా గోర్యచేవా అనే యువతిని వివాహం చేసుకున్నాడు. 1960లో, అంతరిక్ష కార్యక్రమానికి సంబంధించి వ్యోమగాములను శిక్షించేందుకు, సోవియట్ యూనియన్ కొంతమంది పైలట్లను ఎంపిక చేసింది. 3,000 మందికి పైగా దరఖాస్తు చేసుకోగా, 20 మందిని ఎంపిక చేశారు. గగారిన్ తన ప్రతిభ, శారీరక స్థైర్యం, మానసిక మాన్యతలతో ప్రత్యేకంగా నిలిచాడు. ఆయన చివరి పోటీలో జర్మన్ టైటోవ్‌తో కలిసి ఉన్నా, తన చిన్న కదలికలతో కూడిన శరీర ఆకృతి (5 అడుగుల 2 అంగుళాల ఎత్తు) వల్ల వోస్టోక్ క్యాబిన్‌లో సులభంగా కూర్చో గలుగుతాడని ఎంపికయ్యాడు. 1961, ఏప్రిల్ 12న, గగారిన్ "వోస్టోక్ 1" అనే అంతరిక్ష నౌకలో ప్రయాణించి, 108 నిమిషాల్లో భూమిని పూర్తిగా ఒకసారి చుట్టి వచ్చాడు. ఇది మానవాళి అంతరిక్ష యాత్రలో మొదటి ఘన విజయం. వోస్టోక్ 1 వ్యోమనౌక బైకొనూర్ కాస్మోడ్రోమ్ నుంచి ప్రయాణమైంది. భూమి చుట్టూ సుమారు 27,400 కి.మీ వేగంతో తిరిగింది. గగారిన్ అంతరిక్షంలో 108 నిమిషాలు గడిపాడు. ఆయన భూమిని చూసి చెప్పిన ప్రముఖ మాట - "పృథ్వీ ఎంత అందంగా ఉంది!" తిరిగి భూమిపై దిగేటప్పుడు, ఆయన 7 కిలోమీటర్ల ఎత్తునుండి పారాచూట్ ద్వారా కిందకు దిగి భద్రంగా ల్యాండ్ అయ్యాడు. ఈ ఘనత ప్రపంచాన్ని ఉర్రూతలూగించింది. సోవియట్ యూనియన్ గొప్ప విజయం సాధించిందని ప్రపంచ మంతటా గుర్తింపు లభించింది. వోస్టోక్ 1 ప్రయాణం తరువాత, గగారిన్ ఒక అంతర్జాతీయ ప్రముఖుడిగా మారిపోయాడు. సోవియట్ యూనియన్ అతనికి "హీరో ఆఫ్ ద సోవియట్ యూనియన్" అనే అత్యున్నత పురస్కారం అందించింది. ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలను సందర్శించి, శాంతి మరియు అంతరిక్ష పరిశోధన కోసం తన మద్దతును తెలిపాడు. సోవియట్ అంతరిక్ష యాత్రికుల శిక్షణా కార్యక్రమంలో ఉపాధ్యాయుడిగా చేరాడు. 1967లో "సోయుజ్ 1" అనే కొత్త అంతరిక్ష నౌకను పరీక్షించేందుకు ఎంపికయ్యాడు, కానీ దానికి బదులుగా అతని మిత్రుడు వ్లాదిమీర్ కొమరోవ్‌ను పంపారు. కొమరోవ్ ఆ ప్రయాణంలో మరణించడంతో, గగారిన్ తదుపరి అంతరిక్ష యాత్రకు ఎంపిక కావడానికి అవకాశం తగ్గిపోయింది. 1968, మార్చి 27న, గగారిన్ తన శిక్షణా పైలట్ వ్లాదిమీర్ సెరోగిన్‌తో కలిసి మిగ్-15 యుద్ధ విమానం నడుపుతున్న సమయంలో ప్రమాదానికి గురయ్యాడు. కిర్జాచ్ నగర సమీపంలో విమానం కూలిపోవడంతో, ఇద్దరూ మరణించారు. ఆ ప్రమాదానికి గల కారణాలు ఇప్పటికీ పూర్తిగా అర్థం కాలేదు. కొందరు ఇది వాతావరణ సమస్య కారణంగా జరిగిందని భావిస్తారు. మరికొందరు ఇతర యుద్ధ విమానం వద్దకు వచ్చినప్పుడు ఏర్పడిన గందరగోళం వల్లనే ప్రమాదం జరిగిందని భావిస్తున్నారు. కొన్ని వాదనలు అసలు ప్రమాదం ఒక కుట్ర అని కూడా చెబుతున్నాయి. అయితే, గగారిన్ మృతితో అంతరిక్ష పరిశోధనలో ఒక గొప్ప ధైర్యవంతుడిని కోల్పోయింది. రష్యాలో అనేక అంతరిక్ష కేంద్రాలు, రహదారులు, శిల్పాలు గగారిన్ పేరుతో నామకరణం చేయబడ్డాయి. ఏప్రిల్ 12ని "అంతర్జాతీయ మానవ అంతరిక్ష ప్రయాణ దినోత్సవం"గా పాటిస్తారు. గగారిన్ యొక్క విగ్రహాలు ప్రపంచ వ్యాప్తంగా నిలబెట్టబడ్డాయి.1980లో "స్టార్ సిటీ" అనే అంతరిక్ష శిక్షణా స్థలానికి అతని పేరు పెట్టారు బైకొనూర్ కాస్మోడ్రోమ్‌లోని అతను ప్రయాణించిన లాంచ్ ప్యాడ్‌కు ఈ పేరు పెట్టారు.యూరీ గగారిన్ కేవలం ఒక వ్యోమగామి మాత్రమే కాదుబీ ఆయన మానవ సాహసానికి, శాస్త్రీయ పురోగతికి, మానవత్వానికి ఒక ప్రతీక. ఆయన చేసిన తొలి అంతరిక్ష యాత్ర మానవాళికి నూతన మార్గాలను చూపింది. ఆయన పేరు ఎప్పటికీ మానవ చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోతుంది. గగారిన్ స్ఫూర్తితో, భవిష్యత్తులో మరిన్ని అంతరిక్ష యాత్రలు, పరిశోధనలు జరగనున్నాయి.

## నవోదయ పరీక్షలో సత్తా చాటిన విద్యార్థి



**అగ్నిధార న్యూస్ ముత్తారం:** ముత్తారం మండలం లోని మచ్చుపేట గ్రామానికి చెందిన ఈర్ల. భాగ్య లక్ష్మి - సతీష్ కుమార్ ల పెద్ద కుమారుడైన విక్రమాదిత్య సెంటనరి కాలని లోనీ కృష్ణవేణీ టాలెంట్ స్కూల్ ఆద్వర్యంలో నడపబడుచున్న సాయి ప్రగతి విద్యానికేతన్ బేగంపేట నందు 5వ తరగతి చదువు చున్నాడు. నిన్న వెలుబడిన జాతీయ జవహర్ నవోదయ విద్యాలయ 6వ తరగతి ప్రవేశ పరీక్ష లో ఉత్తమ ప్రతిభ కనబరచి అర్హత సాధించాడు. ఈ అబ్బాయిని పాఠశాల ఆవరణలో కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు బర్ల. శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

## ఆదివరాహస్వామి ఆలయ హుండీ లెక్కింపు



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్,** : కమాన్ పూర్ మండల కేంద్రంలోని స్వయం భూ క్షేత్రమైన ఆదివరాహస్వామి హుండీ ఆదాయం బుధవారం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. గత ఏడాది అక్టోబర్ మాసంలో హుండీ ఆదాయం లెక్కించగా ఆరు నెలల అనంతరం హుండీ ఆదాయం లెక్కింపు చేశారు. ఈ హుండీ ఆదాయం లెక్కింపు కార్యక్రమం పెద్దపల్లి దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఆలయ కార్యనిర్వాహణ అధికారి కొసన కాంతారెడ్డి పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివరాహస్వామి ఆలయ హుండీ ఆదాయం ? 5,15,694 వచ్చినట్లు వెల్లడించారు. ఈ హుండీ ఆదాయం లెక్కింపు కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారులు, సిబ్బంది, సేవకులు, భక్తులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిభిరం..!



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** కమాన్ పూర్ మండల కేంద్రంలోని ఆపఫిల్ కిడ్స్ పాఠశాలలో బుధవారం గోదావరిఖని పట్టణంలో గల ఉమా శంకర్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు డాక్టర్ మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కంటి వైద్య శిభిరంలో దాదాపుగా 100 మందికి పైగా కంటి పరీక్షలు చేయించుకున్నారు. తమ పాఠశాల ఆవరణలో ప్రజలకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించినందుకు వైద్య బృందానికి పాఠశాల కరస్పాండెంట్ చదువు వెంకట్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

## రాజీవ్ యువ వికాసం పథకంలో బిసి ఏ లకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి



### సంగారెడ్డి జిల్లా ఎంబీసీ అధ్యక్షుడు రామ్ జోషి హనుమంత్

**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)"** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేస్తున్న రాజీవ్ యువ వికాసం పథకంలో బిసి ఏ కులానికి మొదటి ప్రాధాన్యతగా ఎంపిక చేయాలని సంగారెడ్డి జిల్లా ఎంబీసీ అధ్యక్షుడు రామ్ జోషి హనుమంత్ బుధవారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది .రాజీవ్ యువ వికాసం పథకంలో బి సి ఏ కులానికి చెందిన బుడబుక్కల, మందుల ,జంగమ, గంగిరెద్దుల, పిచ్చకుంట్ల, పాముల, దొమ్మర జాతులు ఉన్నాయన్నారు .వీరికి రాజు యువ వికాసంలో మొదటి ప్రాధాన్యత ఇచ్చి వారి అభివృద్ధికి సహకారం అందించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.కార్యక్రమంలో సంఘ పెద్దలు తదితరులు ఉన్నారు

## అండగా ఉంటా అధైర్య పడకండి

### - పార్టీ నాయకుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరమార్శ



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్/ గండీడ్:** అండగా ఉంటా అధైర్య పడ వద్దని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి తెలిపారు. చిన్నవార్వల్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మోహన్ రెడ్డిసతీమణి అలాగే జంగం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువనాయకుడు ఆనంద్ తల్లి అనారోగ్యంతో మహబూబ్ నగర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని బుధవారం నాడు పరమార్శించి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ల తో మాట్లాడారు అండగా ఉంటా అధైర్య పడకూడదని వారి కుటుంబ సభ్యులకు సూచించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, రాజ్ కుమార్ రెడ్డి, సంటెం నర్సిములు, తిరుమల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## అధికారులు విధులను పకడ్బందీగా నిర్వహించాలి





**అగ్నిదారా న్యూస్ ముత్తారం** : ముత్తారం మండలం ధర్యాపూర్ గ్రామంలోని ఆదర్శ పాఠశాలను,వసతి గృహం,అక్కడ ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ కోయ శ్రీ హర్ష పరిశీలించారు.మంథని రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో అధికారులతో సమీక్షిస్తూ జాతీయ రహదారి 163 జీ కింద ముత్తారం మండలం లక్కారం గ్రామంలో సేకరించిన భూములలో ఉన్న నిర్మాణాలకు సంబంధించిన నగదు నిర్వాసితులకు చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.బోరు బావులు,చెట్లు,ఇతర నిర్మాణాలకు పరిహార నిధులు ప్రతిపాదనలను సంబంధిత అధికారులు వెంటనే జాతీయ రహదారుల ప్రాజెక్టు డైరెక్టర్ కు పంపి త్వరగా మంజూరు అయ్యేలా చూడాలన్నారు.డివిజన్ పరిధిలో భూ శుద్దీకరణ సమయంలో జరిగిన తప్పులు సరి చేసే ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు.నీటిపారుదల శాఖ అధికారులు సర్వే రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకుంటూ చెరువుల ఎఫ్టిఎల్,బఫర్ జోన్ పరిధి నిర్ధారించాలని ఆదేశించారు.చెరువు భూములలో ఆక్రమణలు ఎక్కడైనా జరిగితే వెంటనే రికవరీ చేయాలని అన్నారు.మంథని పట్టణంలో నిర్మాణం అవుతున్న నూతన పురపాలక భవనం పనులు నిర్దిష్ట సమయంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.అలాగే ముత్తారం మండలంలోని,ధర్యాపూర్ ఆదర్శ పాఠశాల వసతి గృహాన్ని కలెక్టర్ సందర్శించి పిల్లల,డార్మెంటరీ,భోజనశాల,వంటగది పరిశీలించారు.పిల్లలకు అందుతున్న భోజనం వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఆదర్శ పాఠశాలలో ఏర్పాటుచేసిన పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు.మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష భూ సేకరణ పెండింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని,ఆన్‌లైన్ దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

## జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలి





**అగ్నిధారన్యూస్"( సంగారెడ్డి )"** మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ మాధురి తెలిపారు.బుధవారం కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి, మహాత్మా జ్యోతిబా పూలె మహనీయుల జయంతి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు అందరి సహకారం అవసరమన్నారు. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ , షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ , వివిధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించే మహనీయుల జయంతి ఉత్సవాలకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. మహనీయుల జీవిత చరిత్రలను తెలుకునేందుకు వీలుగా ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు, ప్రజలు, విద్యార్థులను భాగస్వాములను చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రతి గ్రామంలో మహనీయుల జయంతి ఉత్సవాలను నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రతి గ్రామంలో మహనీయుల జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ వెల్లడించారు. మహనీయుల జీవన మార్గం, త్యాగాలను నేటి తరం తెలుసుకునేలా ప్రజలు, విద్యార్థులు ఈ కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆమె సూచించారు. వివిధ సంఘాల సంఘాల ప్రతినిధులు సమావేశంలో తమ సూచనలు, సలహాలు అందజేశారు. ఈ సమావేశంలోడి డి సాంఘీక సంక్షేమశాఖ అధికారి ,అఖిలేష్ రెడ్డి ,వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి జగదీష్ , ఈ డి ఎస్ సి కార్పోరేషన్ రామాచారి ,ఎస్ సి ,ఎస్ టి , బి సి సంఘాల నాయకులు , వివిధ సంఘ నాయకులూ పాల్గొన్నారు.

## షేక్పల్లిలోఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు



**అగ్నిధార న్యూస్మహమ్మదాబాద్:** గ్రామాలలోఉచితంగా నిర్వహించే వైద్య శిబిరాలు పేదలకు వరం లాంటిదని మాజీ ఎంపీపీ శాంతి రంగ్యా అన్నారు. బుధవారం మహమ్మదాబాద్ మండలం షేక్పల్లి గ్రామంలో కమల హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. గ్రామంలో పలువురికి కంటిపరీక్షలు నిర్వహించి అద్దాలు పంపిణీ చేశారు. ఇలాంటిఉచిత వైద్యశిబిరాల వల్ల గ్రామీణ పేద ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని డాక్టర్ రాజును వారి వైద్య బృందాన్ని అభినందించిన, మాజీ ఎంపీపీ శాంతి రంగ్యా ఈకార్యక్రమంలోగ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రవళిక,మాజీ పిఎసిఎస్ చైర్మన్ మోసిన్అలీ,రాజెందర్,యుసుఫ్,ఈదిరీష్, రవి నాయక్, భీమంమ్మ, గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు అండగా వీహెచ్ ఆర్ ఫౌండేషన్



### రూ.20వేల ఆర్థిక సాయం

**అగ్నిధార న్యూస్, (రామగుండం):** ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు వి హెచ్ ఆర్ ఫౌండేషన్ అండగా నిలిచింది.ఆర్థిక సహాయం అందించడానికి ముందుకు వచ్చింది.అంతర్గాం మండలం పెద్దంపేట గ్రామస్తులు బండి ప్రసాద్ గౌడ్,మేరుగు కుమార్ గౌడ్ ఇద్దరు ఇటీవలె రోడ్డు ప్రమాదంలో మరణించారు.ఇంటి పెద్దను కోల్పోయిన ఆ రెండు కుటుంబాలను వీహెచ్ ఆర్ ఫౌండేషన్ పరామర్శించింది.విహెచ్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యాల్ల హరీష్ రెడ్డికి విషయం తెలుపగా వెంటనే స్పందించారు.వారి కుటుంబాలకు ఆర్థిక సాయం అందించడానికి ముందుకు వచ్చారు.కాగా బుధవారం అంతర్గాం మండల మాజీ జడ్పిటిసి ఆముల నారాయణ రెండు కుటుంబాలను పరామర్శించి ఒక్కో కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో పెద్దంపేట్ మాజీ సర్పంచ్ మేరుగు గురువయ్య,బి ఆర్ ఎస్ నాయకులు మధుకర్ రెడ్డి,ఫౌండేషన్ సభ్యులు కోడిపుంజుల గురువేష్ పాల్గొన్నారు.

## సింగరేణి ఆర్జీవన్ లో రికార్డ్ స్థాయి బొగ్గు రవాణా



### 6రోజుల ముందుగానే లక్ష్యాన్ని అధిగమించిన 11ఇంక్లైన్ కార్మికులను అభినందించిన జి ఏం

**అగ్నిధార న్యూస్,( రామగుండం)** : సింగరేణి అర్జీ1 ఏరియా లో రికార్డు స్థాయిలో బొగ్గు రవాణా అయింది.2025-26 ఆర్థిక సంవత్సరంలో జిడికె 11 ఇంక్లైన్ ఆరు రోజుల ముందే నిర్దేశిత బొగ్గు రవాణా లక్ష్యాన్ని అధిగమించింది.65,100 టన్నుల బోగ్గు డిస్పాచ్ టార్గెట్ ఉండగా అరు రోజుల ముందుగానే .66,901.82 టన్నుల బొగ్గును డిస్పాచ్ చేసి 103 శాతం రవాణా అయినట్లు గని అధికారులు ప్రకటించారు.బుధవారం సింగరేణి అర్జీ1జిఎం డి.లలిత్ కుమార్ హాజరై గని అధికారులు,ఉద్యోగులను అభినందించారు.

## జిడీకే 2అండ్2ఏ ఇంక్లైన్ ను సందర్శించిన డిడియంఎస్



**అగ్నిధార న్యూస్, (రామగుండం):** సింగరేణి అర్జీ వన్ జిడీకే 2అండ్ 2ఏ ఇంక్లైన్ ను డిడియంఎస్ బి.వెంకన్న సందర్శించారు.బుధవారం ఆయన గనిలోని పని స్థలాలను తనిఖీ చేశారు.గనిలోని ఎస్ఎస్ 13/2 ప్యానెల్ ను సందర్శించారు.అక్కడ ఉన్న పని స్థలంలో పైకప్పు,సైడ్‌వాల్ ను ఎప్పటికప్పుడు పరిశీలించాలని,భద్రతతో కూడిన రక్షణ చర్యలను చేపట్టాలని అధికారులు,సూపర్ వైజర్ లకు సూచించారు.ఇటీవలే డబ్ల్యూ సి ఎల్,సిఐఎల్ లో రూఫ్ అండ్ సైడ్ ఫాల్ ప్రమాదాలు సంభవించాయని గుర్తు చేశారు.అలాంటి ప్రమాదాలకు ఆస్కారం లేకుండా భూగర్భ గనుల్లో పైకప్పు పడిపోవడం అండ్ సైడ్ ఫాల్ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు.రక్షణతో కూడిన ఉత్పత్తి చేయాలనీ తెలిపారు.అనంతరం జిడీకే 2అండ్2ఏ గనికి సంబంధిత సర్వే రికార్డులను తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో ఏరియా రక్షణ అధికారి,బి.సాయి ప్రసాద్,ఏజెంట్ కె.చంద్ర శేఖర్,సాట్యుటరి గని మేనేజర్ డి.రమేష్ బాబు,గని మేనేజర్ఎస్ కె.అల్లావుద్దీన్,సెప్టి ఆఫీసర్ డి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములలో ఆక్రమణల తొలగింపుకు కట్టుదిట్టమైన చర్యలు

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- రెవెన్యూ విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలి
- పురపాలక భవన పనులు నిర్దిష్ట సమయంలో పూర్తి చేయాలిలి
- మంథని, ముత్తారం,కాల్వ శ్రీరాంపూర్ మండలాలలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్

**అగ్నిధార న్యూస్ మంథని :** రెవెన్యూ విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని, ముత్తారం,కాల్వ శ్రీరాంపూర్ మండలాలలో విస్తృతంగా పర్యటించారు.మంథని మండలం లోని రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం, నిర్మాణం అవుతున్న నూతన పురపాలక భవన పనులను, ముత్తారం మండలం ధర్యాపూర్ గ్రామంలోని ఆదర్శ పాఠశాలను, వసతి గృహం, అక్కడ ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు.మంథని రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్షిస్తూ, జాతీయ రహదారి 163 జీ క్రింద ముత్తారం మండలం లక్కారం గ్రామంలో సేకరించిన భూములలో ఉన్న నిర్మాణాలకు సంబంధించిన నగదు నిర్వాసితులకు చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. బోరు బావులు, చెట్లు, ఇతర నిర్మాణాలకు పరిహార నిధులు ప్రతిపాదనలను సంబంధిత అధికారులు వెంటనే జాతీయ రహదారుల ప్రాజెక్టు డైరెక్టర్ కు పంపి త్వరగా మంజూరు అయ్యేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. డివిజన్ పరిధిలో భూ శుద్దీకరణ సమయంలో జరిగిన తప్పుల సరి చేసే ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. నీటిపాం ుదల శాఖ అధికారులు సర్వే రెవెన్యూ అధికారులతో సమన వ్యయం చేసుకుంటూ చెరువుల ఎఫ్టిఎల్ బఫర్ జోన్ పరిధి నిర్ధారించాలని కలెక్టర్ ఆదేశించారు. చెరువు భూములలో ఆక్రమణలు ఎక్కడైనా జరిగితే వెంటనే రికవరీ చేయాలని అన్నారు. ప్రభుత్వ భూముల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ భూము లకు వెంటనే ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.మంథని పట్టణంలో



నిర్మాణం అవుతున్న నూతన పురపాలక భవనం పనులు నిర్దిష్ట సమయంలో పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మున్సిపల్ కార్యాలయానికి వచ్చే రోడ్డు అభివృద్ధి పనులను చేపట్టాలని, రోడ్డుకు ఇరువైపులా గ్రీనరీ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ధర్యాపూర్ ఆదర్శ పాఠశాల వసతి గృహాన్ని కలెక్టర్ సందర్శించి పిల్లల డార్మెంటరీ, భోజనశాల, వంటగది పరిశీలించారు. పిల్లలకు అందుతున్న భోజనం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆదర్శ పాఠశాలలో ఏర్పాటుచేసిన పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ముత్తారం మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ భూ సేకరణ పెండింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, ఆన్లైన్ దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కాల్వ శ్రీరాంపూర్ మండల హెడ్ క్వార్టర్ లో ఉన్న ప్రభుత్వ భూములను సందర్శించారు, ప్రభుత్వ భూములు ఎక్కడైనా కబ్జాకు గురైతే వెంటనే విడిపించాలని, కబ్జాదారుల చెర నుంచి భూమి తొలగించి ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకునే దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తహసిల్దార్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, మున్సిపల్ కమిషనర్ మనోహర్, మంథని తహసిల్దార్ గిరి, ముత్తారం ఎంపీడీవో సురేష్, ఎంపీఓ గోవర్ధన్, కాల్వ శ్రీరాం పూర్ తహ సిల్దార్ జగదీశ్వర్ రావు , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామ స్వామివారి బ్రహ్మోత్సవం పై అధికారులతో సమావేశం

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** చారకొండ మండలం, శిరుసనగండ్ల గ్రామంలో నిర్వహించనున్న శ్రీ సీతారామ స్వామివారి బ్రహ్మోత్సవాల పై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమీక్ష సమావేశం లో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రొల్యూషన్ బోర్డ్ సభ్యులు ఠాకూర్ బాలాజీ సింగ్ పాల్గొన్నారు.

ఈ సమావేశంలో శ్రీరామనవమి జాతర ఏర్పాట్లు, భద్రతా చర్యలు, పారిశుధ్యం, ట్రాఫిక్ నియంత్రణ, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే అంశాలపై అధికారులకు సూచనలు చేశారు. అలాగే, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రత్యేకించి,ఆర్థిక సహాయ నిధులు, పోలీస్





బందోబస్తు, తాగునీటి వసతి, మెడికల్ క్యాంపులు, రోడ్డు మరమ్మతులు, లైట్లు తదితర అంశాల పై చర్చించడంతో పాటు, జాతర విజయవంతం కావడానికి సంబంధిత శాఖలు సమన్వయంతోపనిచేయాలని సూచించారు.జాతరను ఘనంగా నిర్వహించేందుకు ప్రతి విభాగం బాధ్యతగా వ్యవహరించాలని, ప్రభుత్వ సహాయ సహకారాలు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండాలని అధికారులకు స్పష్టం చేశారు. అనంతరం కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కల్వకుర్తి ,వెల్దండ మండలాలకు చెందిన లబ్ధిదారులతో సమావేశం నిర్వహించి కల్యాణ లక్ష్మి, షాది ముబారాక్ చెక్కులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆనంద్ కుమార్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, సంజీవ్ యాదవ్,మాజీ సర్పంచ్ రాకేష్, పడకంటి వెంకటేష్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవాలయ కమిటీ సభ్యులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కే.కే. ఓసీపీ గనిని సందర్శించిన, జి.ఎం సేఫ్టీ చింతల శ్రీనివాస్



**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం మార్చి 26:** మందమర్రి ఏరియా లోని కే.కే ఓ.సి గనిని జి.ఎం సేఫ్టీ చింతల శ్రీనివాస్ సందర్శించారు. అనంతరంమందమర్రి ఏరియ జనరల్ మేనేజర్ జి. దేవేందర్,అధ్యక్షతన జిఎం కార్యాలయంలోని, కాన్ఫరెన్స్ హాల్లో సేఫ్టీ రివ్యూ మీటింగ్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జి.ఎం సేఫ్టీ చింతల శ్రీనివాస్ హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో.. మందమర్రి ఏరియాకి సంబంధించిన,అన్ని డిపార్ట్మెంట్ల యొక్క సేఫ్టీ రివ్యూ మీటింగ్ నిర్వహించడం జరిగింది.ఎలక్ట్రికల్ ,మెకానికల్డిపార్ట్మెంట్,గనులకు సంబంధించి తీసుకోవలసిన రక్షణ చర్యలపై సేఫ్టీ రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఎల్లప్పుడు రక్షనతో కూడిన ఉత్పత్తి ని సాధించడానికి ప్రతి ఒక్కరు సమిష్టి కృషి చేయాలని వారు అన్నారు.

ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రీజినల్ సేఫ్టీ జి.ఎం రఘు కుమార్, కే.కే గ్రూప్ ఏజెంట్ రాంబాబు,ఎస్ ఓ టు జి ఎం విజయ ప్రసాద్, సేఫ్టీ ఆఫీసర్ రవీందర్, అన్ని గనుల సేఫ్టీ ఆఫీసర్లు,అన్ని గనుల డిపార్ట్మెంట్ ల ఇంజనీర్లు పాల్గొన్నారు.

# విద్యార్థులకు షీ టీం మీద అవగాహన సదస్సు



**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం మార్చి 26:** మంచిర్యాల జిల్లా లోని మందమర్రి నందు గల శివాని హై స్కూలులో విద్యార్థులకి షీ టీమ్ అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా..షీ టీం సభ్యులు మాట్లాడుతూ... ఆకతాయిల ఆట కట్టించి మహిళలకు రక్షణ కల్పించేది షి టీం కర్తవ్యం అని, పిల్లలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్గురించి,మహిళలు ఏదైనా సమస్య వస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని, అలాగే సైబర్ నేరాల గురించి తెలిపారు. వచ్చిన ఫిర్యాదు పై తక్షణమే షీ టీం పోలీసులు స్పందించి, సంబంధిత విభాగాలకు సమాచారం అందజేయడం ద్వారా ఫిర్యాదు చేసిన మహిళకు షీ టీం బృందాలు సహాయం చేస్తాయని తెలిపారు. ఆకతాయిల నుండి మరి ఏ ఇతర వేధింపులకు గురవుతున్న మహిళలు ఫిర్యాదు చేయాలనుకుంటే సెల్. 6303923700 నెంబర్ నీ సంప్రదించాలని కోరారు.అలాగే అత్యవసర సమయంలో డయల్ 100 కి ఫిర్యాదు చేయాలన్నారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో షీ టీం సభ్యులు మహిళా కానిస్టేబుల్ జ్యోతి,శ్రీలత,పాఠశాల ఇంచార్జ్ రవీందర్, ఉపాధ్యాయులు, కళాభారతి,ప్రియాంక, మల్లేశం,మహేశ్వరి, విద్యార్థులు పాల్గొన్నారు.

# సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో ... మహిళలకు వృత్తి శిక్షణ తరగతులు



**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం మార్చి 26:** సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో.. నిర్వహిస్తున్న వృత్తి శిక్షణ తరగతులను తేదీ:26,మార్చి,సేవ అధ్యక్షురాలు శ్రీమతి జీ.స్వరూప రాణి దేవేందర్ మందమర్రి సింగరేణి హై స్కూల్ గ్రౌండ్ లోని సేవ సెంటర్ లోనీ శిక్షణ తరగతులు టైలరింగ్,బ్యూటిషన్ మగ్గం వర్క్,ఫ్యాషన్ డిజైనింగ్ సెంటర్ లను సందర్శించారు.అలాగే కంప్యూటర్ డిసిఏ కోర్స్ శిక్షణ ముగించుకున్న వారికి పరీక్షలు నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ... సింగరేణి యాజమాన్యం సింగరేణి సేవా సమితి ద్వారా మహిళలకు, యువతులకు మరియు యువకులకు ఎన్నో శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.ఈ సంవత్సరం మందమర్రి ఏరియా లో మహిళలకు, యువతులకు టైలరింగ్,ఫ్యాషన్ డిజైనింగ్,అన్మగ్గం, బ్యూటిషన్,కంప్యూటర్ కోర్స్ లు ప్రారంభించు కున్నాము.ఈ వృత్తి శిక్షణ కోర్సులు నేర్చుకుంటున్న మిమ్మల్ని చూస్తే చాలా సంతోషంగా ఉందన్నారు.సింగరేణి ఉద్దేశం మహిళలు తమ కాళ్ల మీద వారు నిలబడాలని వారు ఎంతో కొంత సంపాదించుకొని వారి కుటుంబాలకు అండగా నిలబడాలని సింగరేణి సేవా సమితి ద్వారా..ఎన్నో కోర్సులను ప్రవేశపెడుతున్నారు. అలాగే మీరు కుట్టినవి విక్రయించడానికి హైదరాబాదులోని శిల్పారామం లో,ప్రతి సంవత్సరం జరుగు ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్ నాంపల్లి లో స్టాల్స్ నిర్వహిస్తూనారు.కనుక మహిళలందరూ,ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో లేడీస్ క్లబ్ మెంబర్స్ శ్రీమతి కవిత,శ్రీమతి మనీ, శిక్షకురాలు,అభ్యర్థులు పాల్గొన్నారు.

# మాజీ మున్సిపల్ చైర్మన్ని రావుల పరామార్శ

పలువురు ముస్లిం పెద్దలకు రావుల రంజాన్ పండుగ శుభాకాంక్షలు





**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** పట్టణములో రావుల చంద్రశేఖరరెడ్డి మాజీ ఎం.పి విస్తృతంగా పర్యటించారు.ఇటీవల ప్రమాదానికి గురై చికిత్స తీసుకోని విశ్రాంతి తీసుకుంటున్న మాజీ మున్సిపల్ చైర్మన్ బి.లక్ష్మయ్య ని వారి స్వగృహంలో కలుసుకొని రావుల చంద్రశేఖరరెడ్డి పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం ముస్లిం పెద్దలు సయ్యద్.అత్తావుల్లా, బాబర్(హరుణ్ రషీద్)వాళ్ళ ఇంటికి వెళ్లి వారిని సన్మానించి రంజాన్ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.అయన వెంట గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్ నందిమల్ల అశోక్,బండారు.కృష్ణ, ఉంగ్లాం. తిరుమల్,ప్రేమ్ నాథ్ రెడ్డి,బీచూపల్లి యాదవ్,డాక్టర్. డ్యానియాల్,నందిమల్ల.రమేష్,ఎం. డి.గౌస్,వహీద్,చిట్యాల.రాము తదితరులు ఉన్నారు.

# డివిజన్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా బీచని బాలకృష్ణ





**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో బుధవారం కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుని ఎన్నిక నిర్వహించారు. ఎన్నికల్లో బీచని బాల కృష్ణ తన ప్రత్యర్థి పాపిశెట్టి శ్రీనివాస్ పై ఐదు ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.గత పది రోజులుగా మిల్లర్స్ ఎన్నికల కోసం విస్తృత ప్రచారం నిర్వహించారు. పోటీదారులు తమ విజయం కోసం ఓటర్లను కలిసి తాము విజయం సాధిస్తే మిల్లర్ల సమస్యలపై ప్రభుత్వం పై ఒత్తిడి చేస్తాం అన్నారు. ఎన్నికల్లో మొత్తం 58 ఓట్లకు గాను 57 ఓట్లు పోలయ్యాయి. బాలకృష్ణకు 31 ఓట్లు రాగ పాపిశెట్టి శ్రీనివాస్ కు 26 ఓట్లు రావడంతో 5 ఓట్ల మెజారిటీతో బాలకృష్ణ గెలపొందినట్లు ఎన్నికల అధికారులుగా వివరించిన విజయభాస్కర్, వెంకట్ రెడ్డి లు ప్రకటించారు. విజయం సాధించిన బాలకృష్ణను నాగర్ కర్నూల్ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్, కల్వకుర్తి రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి, మిఠాయిలు తినిపించారు. తన విజయం కోసం కృషి చేసిన వారితోపాటు ప్రతి ఒక్కరికి బాలకృష్ణ కృతజ్ఞతలు చెప్పారు. పెద్దల సహకారంతో మిల్లర్ల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్ ఓనర్స్ గోవింద్ శీను, నరసింహ, విజయ్ కుమార్, సాయిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రీరామ నవమి ఏర్పాట్లు పరిశీలన



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి పట్టణం హనుమాన్ నగర్ కాలనీ లో శ్రీ సీతారామాంజనేయ స్వామీ దేవస్థానంలో ఉగాది మరియు శ్రీరామానవమి మరియు హనుమాన్ జయంతి ఉత్సవాలకు ఏర్పాట్లకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించిన హనుమాన్ దేవాలయ కమిటి సభ్యులు.ఈ సందర్భంగా హనుమాన్ దేవాలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ,పట్టణ ప్రజలు ఉగాది శ్రీరామ నవమి మరియు హనుమాన్ జయంతి పండుగలు ఘనంగ జరుపుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో, మున్సిపల్ మాజీ చైర్మన్ లు ఎద్మ సత్యం,రచోటి శ్రీశైలం, పిఎసిఎస్ ఛైర్మెన్ తలసాని జనార్దన్ రెడ్డి,రాంచందర్ సింగ్. చెన్నారం వెంకటయ్య. బాల్ సాయిలు. బృంగి ప్రవీణ్,వెంకటేష్, శ్రీరాములు,గోవిందు,దాచేపల్లి రమేష్, నరేష్, సాయిలు, కుంభం కృషయ్య, దేమర్ల సత్యం, దేమర్ల కిష్టయ్య,ఆంజనేయ,బీకం సింగ్, బాల్ నర్సింహా, తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనంలో నాణ్యత కలిగిన ఆహారాన్ని అందించాలి







ఆహారభద్రత కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి సరూర్ నగర్ లోని విక్టోరియా మెమోరియల్ హోమ్ రెసిడెంటీయల్ స్కూల్ లో ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది.ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్నభోజనం,విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన,శుభ్రమైన ఆహారం అందించేలా పర్యవేక్షణ చేయాలని సూపరింటెండెంట్ లక్ష్మీపార్వతి ని సూచించడం జరిగింది.రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి పాఠశాల పర్యటించి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.నాణ్యమైన భోజనం అందించాలని నాణ్యత లేని సరుకులు ఉంటే తిరిగి పంపించాలని సూచించారు.మధ్యాన్నా భోజన అమలులో లోపాలు ఉన్న సంబంధించి ఎటువంటి ఫిర్యాదులు చేయాలన్న జిల్లా డి ఆర్ డి ఓ కు, ఫుడ్ కమిషన్ కు ఫిర్యాదు చేయవచ్చు అని తెలియ చేప్పారు.కార్యక్రమంలో సూపరింటెండెంట్ లక్ష్మీపార్వతి, మెస్ ఇంచార్జ్ స్వరూప,శ్రీనివాస్ రెడ్డి, ప్రవీణ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## అక్రమ సంబంధంతో మహిళా మృతి





### లొంగి పోయిన నిందితుడు

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** పెబ్బేరు మండల పరిధిలోని రంగాపురం గ్రామం ఎబిడి లిక్కర్ కంపెనీ సమీపంలో ఒక మహిళ అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది.బుధవారం తెల్లవారుజామున ఇటిక్యాల మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన గొల్ల మద్దిలేటి పెబ్బేరు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి ఎదుట లొంగి పోయాడు. ఎస్సై హరి ప్రసాద్ రెడ్డి క్లూస్ టీమ్ ను పిలిపించి సంఘటనా స్థలానికి నిందితుడు మద్దిలేటి తో పాటు చేరుకుని విచారణతో పాటు కేసు రీకన్స్ట్రక్షన్ చేసారు. ఎస్సై తెలిపిన వివరాలు ప్రకారం వనపర్తి మండలం పెద్ద గూడెం గ్రామానికి చెందిన గొల్ల మణెమ్మ అంగన్వాడి ఆయా (35)తో నిందితునికి గత ఐదు సంవత్సరాలుగా అక్రమ సంబంధం ఉందని, అదే క్రమంలో మంగళవారం రాత్రి ఇద్దరూ కలుసుకున్నట్లు నిందితుడు తెలిపారు. సదరు మహిళ మద్యం మత్తులో ఉన్నప్పుడు ఇద్దరు శారీరకంగా కలిసినప్పుడు వెక్కిళ్లు వచ్చి స్పృహ కోల్పోయిందని, తేరుకునే లోపు నోట్లో నుండి నురగలు వచ్చి అచేతనంగా పడి ఉందని నిందితుడు తెలిపారు. సీఐ రాంబాబు సమక్షంలో విచారించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి తెలిపారు.

## మంత్రివర్గ విస్తరణ లో మాదిగలకు మంత్రి పదవి ఇవ్వాలి

– మాదిగ జే ఏ సి జిల్లా అధ్యక్షులు అక్కపాక సంపత్ కుమార్



**అగ్నిధార న్యూస్ మంథని :**తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడానికి రాష్ట్రం లో అతిపెద్ద కులమైన మాదిగలు ముఖ్యపాత్ర పోషించినారు. మాదిగల జనాభా ప్రత్తిపాతికన రాష్ట్ర ప్రభుత్వం చేయబోయే మంత్రివర్గ విస్తరణ లో భాగంగా మాదిగలకు మంత్రి పదివి ఇవ్వాల్సిందిగా మాదిగల ఆకాంక్ష గా తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం మాదిగల చిరకాల డిమాండ్ ఐన ఎ బి సి డి వర్గీకరణ తో పాటు రిజర్వేషన్ 9% ఇచ్చి మాదిగల పట్ల తన నిబద్దత ను తెలిపిన రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు అదే మాదిగల పట్ల ఆలోచన చేసి మాదిగలలో ఒకరికి మంత్రి పదవి ఇవ్వాలని మాదిగ జే ఎ సి జిల్లా అధ్యక్షులు అక్కపాక సంపత్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు.

## పంచాయితీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం




**అగ్నిధార న్యూస్ మంథని :** మంథని మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి శశికల అధ్యక్షతన బుధవారం రోజున పంచాయతీ కార్యదర్శులకు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇందిరమ్మ ఇండ్లు, గ్రామాలలో మంచినీటి సరఫరా పై ప్రణాళిక, నర్సరీల నిర్వాహణ పై , వృద్యప్య పెన్షన్ల లో చనిపోయిన ఫించనుదారుల జాబితా అందజేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆదేశములు జారీ చేశారు. 3 రోజులలో ఇంటి పన్నుల టాక్స్ 100% వసూలు చేయాలని 31 మార్చి లోపు ఎల్ అర్ ఎస్ దరఖాస్తుదారుల నుండీ రుసుముల చెల్లింపులు పూర్తి చేయాలని ప్రతి పంచాయతీ కార్యదర్శి సెగ్రిగేషన్ షెడ్డు కి వెళ్లి కంపోస్టు తయారీ , చెత్త సేకరణ జరుగుతున్న విధానాన్ని పరిశిలించాలని, ట్రేడ్ లైసెన్స్ రెనివల్ 31 మార్చి లోపు పూర్తి చేయవలెనని కే.సతీష్ కుమార్ డీ.యల్.పి.ఓ మంథని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ సమావేశములో కే.సతీష్ కుమార్ డీ.యల్.పి.ఓ మంథని , శేషయ్య సూరి యం.పి.ఓ. మంథని , శ్రీదర్ ఏఈ(అర్ డబ్ల్యు ఎస్), వరప్రసాద్ ఏ.ఈ గ్రిడ్ , మంథని మండలంలోని పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఐపీఎల్ బెట్టింగులపై ప్రత్యేక దృష్టి.





**పట్టణాలలో శాంతిభద్రతలు, ట్రాఫిక్ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించాలి.**

**జిల్లావ్యాప్తంగా అసాంఘిక కార్యకలాపాలను, మాదకద్రవ్యాలను పూర్తిగా అరికట్టాలి.**

**ప్రతి ఒక్కరూ నిబద్ధతతో విధులు నిర్వర్తించాలి.**

**జిల్లా పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం లో జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్**

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:**శాంతి భద్రతలను పరిరక్షణ ప్రతి ఒక్క పోలీసు ప్రధాన లక్ష్యంగా పట్టణంలో మరింత ఉత్సాహంగా పనిచేయాలని జిల్లాఎస్పీ శ్రీ రావుల గిరిధర్ అన్నారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని సమావేశ భవనంలో జిల్లాలోని డిఎస్పీలు, సీఐలు,అన్ని పోలీస్టేషన్ల ఎస్సైలతో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ నెలవారి నేరసమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెండింగ్ కేసులు తెలుసుకొని చాలా కాలము నుండి పెండింగ్ లో ఉన్నటువంటి కేసులను సంబంధిత అధికారులు పూర్తి చేయాలని, పెండింగ్ ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులకు సంబంధించిన డాక్యుమెంట్స్ ఎఫ్ ఎస్ ఎల్ రిపోర్ట్స్, మెడికల్ సర్టిఫికెట్ త్వరగా తెప్పించి కేసులు ఛేదించాలన్నారు. బెట్టింగ్,లోన్ యాప్ కార్యకలాపాలపై పూర్తిగా నిఘాను పెంచాలని, బెట్టింగ్ నిర్వహిస్తున్నారని సమాచారం వస్తే చాలు వెంటనే దాడులు చేయాలని అధికారులకు ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా పోలీసు సిబ్బంది ప్రజలతో మమేకంగా ఉంటూ సత్సంబంధాలను మెరుగుపరచుకోవాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపాలని ఆదేశించారు. జిల్లాలో మాదక ద్రవ్యాల ను పూర్తిగా రూపుమాపాలని వారిని అరికట్టే దిశగా ప్రతి ఒక్క పోలీసు సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ప్రతి ఒక్కరికి క్రమశిక్షణ తప్పనిసరి అని తెలిపారు. సిబ్బంది ప్రతి ఒక్కరు విధులలో ఉన్నప్పుడు యూనిఫామ్ ని ధరించి ఉండాలని తెలిపారు. సిబ్బంది ప్రతి ఒక్కరు అవినీతికి దూరంగా ఉంటూ, నిజాయితీగా ప్రజలకు సేవలందించాలని తెలిపారు. డయల్ 100 ను విరివిగా వినియోగించుకుంటూ ప్రజలలో అవగాహన కల్పించాలని తెలిపారు. నూతన పోలీసు సిబ్బంది అందరు తమ తమ పోలీస్టేషన్ల పరిధిలో ఉండే విధంగా చూసుకోవాలని ,సిబ్బంది అందరికీ అన్ని విధులకు పూర్తి పరిజ్ఞానాన్ని కల్పించి చైతన్య పరచాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా సిసిటీవీ కెమెరాల ఏర్పాటను ప్రజలకు వివరించి ప్రతి గ్రామంలో ప్రజలు సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చైతన్యపరచాలన్నారు. ఎస్సైలు, సీఐలు,తమ పరిధిలో ఉన్న ప్రతి గ్రామాన్ని సందర్శిస్తూ ప్రజలకు ఉన్న సమస్యలపై, సైబర్ క్రైమ్, చైల్డ్ మ్యారేజ్, మూఢనమ్మకాలు, డయల్ హండ్రెడ్ పై అవగాహన కల్పించి చైతన్యపరచాలని తెలిపారు. కోర్టు డ్యూటీ అధికారులను ప్రతిరోజు సమీక్షిస్తూ నేరస్థులకు కఠినమైన శిక్షలు పడే విధంగా కృషి చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా బహిరంగ మద్యం సేవించడం జరగకుండా చూడాలన్నారు. నిరంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తూ ప్రమాదాలను అరికడుతూ ఉండాలన్నారు. ఇసుక అక్రమ రవాణ, ప్రభుత్వ రాయితీ బియ్యం అక్రమంగా తరలించకుండా చూడాలన్నారు. వ్యభిచారం, గంజాయి, మటక, పేకాట ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా చూడాలి. ప్రతి పోలీస్ స్టేషన్లో బ్లూ కోర్ట్ విధులు, రిసెప్షన్ డ్యూటీ, కోర్టు డ్యూటీ అధికారులు కీలకంగా వ్యవహరిస్తూ ప్రజలకు సత్వర న్యాయం అందించే విధంగా కృషి చేయాలని అన్నారు.ఈ నేర సమీక్షా సమావేశంలో వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వరరావు , డిసిఆర్బి డిఎస్పి, ఉమా మహేశ్వరరావు, వనపర్తి సిఐ, క్రిష్ణ, కొత్తకోట సీఐ, రాంబాబు, ఆత్మకూర్ సిఐ, శివకుమార్, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, డిసిఆర్బి సిబ్బంది, ఐటి కోర్ సిబ్బంది, కార్యాలయం సిబ్బంది , తదితరులు ఉన్నారు.

# బీసీల రిజర్వేషన్ల బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి

బి.సి సంఘం రాష్ట్ర కార్యదర్శి రాజు నేత



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** ఈరోజు నల్గొండ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో గాంధీనగర్లోని యాదవ భవన్ లో పాత్రికేయుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వచ్చిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి, మరియు బిసి పొలిటికల్ జేఏసీ రాష్ట్ర నాయకులు, మలిదశ తెలంగాణ ఉద్యమకారులు ఓయూ జేఏసీ చైర్మన్ ఎనుగంటి రాజు నేత మాట్లాడుతూ, గత ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్లు బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇస్తామన్న 42% రిజర్వేషన్లకు వెంటనే చట్టబద్ధత కల్పించే బాధ్యత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మీద నెట్టివేయాలని చూస్తే సరైన పద్ధతి కాదని చట్టం చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీదేనని తెలిపారు వెంటనే రిజర్వేషన్లు పెంచే బిల్లుకు జీవో తీసి గవర్నర్ కు పంపాలని తెలిపారు. గవర్నర్ సంతకం తర్వాత గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసి పంచాయతీ ఎన్నికలకు బీసీలకు రిజర్వేషన్లు 42 శాతం పెంచుతూ నోటిఫికేషన్ విడుదల చేయాలని తెలిపారు. అలా కాకుండా కేవలం రాజకీయాల కోసం, బీసీలను మళ్ళీ మోసం చేయాలని కుటిల ప్రయత్నాలను మానుకోవాలని తెలిపారు. నిజంగా చిత్తశుద్ధి ఉంటే బడ్జెట్లో బీసీలకు 20వేల కోట్ల రూపాయలు ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు. ఎన్నికల ఇచ్చిన హామీ మేరకు వెంటనే బీసీ బందు ప్రకటించి నిరుద్యోగ బిసి యువతకు 25 లక్షల రూపాయల రుణ సహాయం సబ్సిడీ కింద మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 50సంవత్సరాల బీసీల పోరాట యోధుడు ఆర్ కృష్ణయ్య మీద కొంతమంది పగటి వేషాగాళ్లు ఆయన వద్ద రాజకీయ ఓనమాలు నేర్చుకొని ఆయననేవిమర్శించే పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు. ఆర్ కృష్ణయ్య గత అనేక సంవత్సరాల పోరాట ఫలితంగా బీసీల కోసం రెండు వేలకు పైచిలుక జీవోలు సాధించారని, 1500 గురుకుల పాఠశాలలు తీసుకువచ్చారని, 6000 సంక్షేమ హాస్టల్ మంజూరు చేపించారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్లు తీసుకువచ్చారని, తద్వారా 30 నుంచి 40 లక్షల మంది విద్యార్థులు నేడు ఉచితంగా విద్యను అభ్యసిస్తున్నారు తెలిపారు. ఆర్ కృష్ణయ్య పోరాటాల ఫలితంగా ఎంతో మంది బీసీలు ఐఏఎస్ ఐపీఎస్ ఐఎఫ్ఎస్ ఉన్నతమైన ఉద్యోగాలు పొందారని గుర్తు చేశారు. విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ లు, స్కాలర్షిప్పు, మెస్ బకాయిలు విడుదల చేయాలని నిరంతరం కొట్లాడుతూ ,ఎన్నో విజయాలు సాధించిన గొప్ప వ్యక్తి ఆర్ కృష్ణయ్య అని నాయకులు తెలిపారు. అలాంటి వ్యక్తి మీద విమర్శలు చేసే ముందు ఒకటికి పది సార్లు ఆలోచించాలి లేకపోతే రాబోయే రోజుల్లో తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే తమ మంత్రి వర్గంలో బీసీలకు సముచిత ప్రాధాన్యత కల్పించాలని, ప్రభుత్వం ఏర్పాటు చేసే కార్పొరేషన్లలో బీసీలకు జనాభా దామాషా ప్రకారం చైర్మన్ పోస్టులు ఇవ్వాలని, అసెంబ్లీలో ప్రవేశపెట్టే బడ్జెట్లో బీసీల జనాభా దామాషా ప్రకారం 11వేల కోట్ల బడ్జెట్ను 50వేల కోట్ల రూపాయలకు పెంచి నిధులుకేటాయించాలని డిమాండ్ చేశారు.బిజెపి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు 10 శాతం పార్లమెంట్లో ప్రవేశం పెట్టింది దానిని రాష్ట్రాలకే అమలు చేస్తే పూర్తి అధికారాన్ని ఇచ్చింది బీహార్ కేరళ తమిళనాడు ఈ డబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అమలు చేయడం లేదు. కానీ రేవంత్ రెడ్డి సర్కారు అత్యుత్సాహంతో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు 10% అమలు చేస్తున్నది. ఉన్నత వర్గాలలో ఎంతమంది పేదలు ఉన్నారు వారి జనాభా ఎంత అని ఎన్నోసార్లు లెక్కలు తీయాలని బీసీ సంఘాలు అడిగిన ఈ ప్రభుత్వం పట్టించుకోలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మునాస ప్రసన్నకుమార్, బీసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, యువజన సంఘం ప్రధాన కార్యదర్శి గద్దె నాగరాజు నేత, యాదవ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షుడు బెల్లి నాగరాజు యాదవ్, యాదవ హక్కుల రాజ్యాధికార సమితి రాష్ట్ర అధ్యక్షుడు చెల్ల కోటేష్ యాదవ్, జిల్లా కార్యదర్శి సట్టు యాదగిరి, జిల్లా కార్యదర్శి సూర ముత్యాలు, దేవులపల్లి నరసింహహరిబాబు ,లింగయ్య యాదవ్, జలుకంటి జానయ్య, అంబటి శివ, నామాని ఆనంద్, ఎనుగంటి మధు, మోదాల రాంబాబు యాదవ్, మోదాల శ్రీనివాస్ యాదవ్, తాళ్ల భద్రయ్య, జానపాటి శంకర్, గుండెబోయిన సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ ల ఏర్పాటుకు సంఘాల అనుమతి అవసరం లేదు

– వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు – తాదూరి కరుణాకర్




**అగ్నిధార న్యూస్ మంథని :** నూతన ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుకు జర్నలిస్టు సంఘాల అనుమతి అవసరం లేదని తెలంగాణ డబ్ల్యూ జే ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాదూరి కరుణాకర్ అన్నారు. బుధవారం ఆయన మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మంథని పట్టణానికి చరిత్ర ఉందని, ఇలాంటి పట్టణంలో డివిజన్ ప్రెస్ క్లబ్ ను ఏర్పాటు చేసుకోవడాన్ని స్వాగతిస్తున్నానని అన్నారు. డివిజన్ ప్రెస్ క్లబ్ కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు. ప్రెస్ క్లబ్ నిర్వహణ,ప్రారంభ ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్న సమయంలో కొన్ని అవాంఛనీయ విషయాలు చూడాల్సి వచ్చిందని అన్నారు. జర్నలిస్టులకు సంబంధించి తాము సభ్యులుగా కొనసాగుతున్న ప్రెస్ క్లబ్ ల నిర్వహణ సరైన విధంగా లేనప్పుడు కొంతమంది కలిసి ప్రెస్ క్లబ్ లు ఏర్పాటు చేసుకునే అవకాశం ఉందని అన్నారు. ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు సంఘాల అనుమతి తీసుకోవాలని లేదన్నది ఎవరైతే అనుమతులు తీసుకోవాలి అని అంటున్న మిత్రులు గమనిస్తే మంచిదని అన్నారు.ప్రెస్ క్లబ్ లు సంఘాలకు అతీతమని అన్నారు.ప్రెస్ క్లబ్ ఏర్పాటైన తర్వాత సభ్యుల సంక్షేమం అభివృద్ధి కొరకు,బాగోగుల కోసం పని చేస్తుంది. అందులో సమర్ధవంతమైన నాయకత్వం ఉందని భావించినప్పుడు తమకు ఇష్టమైన సంఘాల్లో చేరే స్వేచ్ఛ ఉందని అన్నారు. మంథనిలో ఇలాంటి పరిస్థితులు ఎందుకు వచ్చాయో ఆరోపణలు చేస్తున్న వారు ఆలోచించవలసిన అవసరం ఉంది. గ్రామీణ జర్నలిస్టుల పరిస్థితి అధ్వానంగా ఉందని అన్నారు. పత్రికా యాజమాన్యాలు వారికి వార్తలు రాయడానికి పాత్రికేయులను ఒక వాహకంగా వాడుకుంటున్నాయని అన్నారు. సమాజానికి సేవ చేయాలనే ఉద్దేశంతో ఒక గ్రామీణ ప్రాంతంలో పనిచేస్తున్న పాత్రికేయులు అదే పత్రిక మీద ఆధారపడితే వారి కుటుంబాలు ఎలా గడుస్తాయి .? ఆరోపణలు చేస్తున్న వ్యక్తులు తమ వ్యాపారాలు చక్కబెట్టుకోవడానికి, తమ వ్యాపారాల వైపు ఎవరూ రాకుండా చూడడానికి క్లబ్బులు ఏర్పాటు చేస్తున్నారు, సంఘాలు పెడుతున్నారని ఆరోపణలు చేస్తున్న వ్యక్తులు తాము ఏమి చేస్తున్నామో కూడా ఆలోచించుకోవాలని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో బ్యూరోలుగా పనిచేస్తూ నెలనెలా వేతనాలు పొంది వ్యాపారాలు చేసినప్పుడు ఇలాంటివి గుర్తు రావా అని ప్రశ్నించారు. గ్రామీణ విలేకరులు సొంత వ్యాపారాలు చేసుకోకూడదా? అని అన్నారు. అటు యాజమాన్యాలు జీతాలు ఇవ్వక,ఇటు వ్యాపారాలు చేయకపోతే వారి కుటుంబాలు ఎలా నడుస్తాయో ఆలోచించాలని అన్నారు. ఈ విధానం సరైంది కాదని అన్నారు. ఇలా అన్నవారే ఎన్ని వ్యాపారాలు చేశారో తెలుసు చేస్తున్నారో తెలుసు దీని గురించి కూడా చర్చ చేయాల్సి ఉంది. ఇవాళ రాజకీయాలు పార్టీలకు అనుబంధం గురించి మాట్లాడుతున్నారు. ఈనాడు పదవుల్లో ఉన్నవారు ప్రెస్ క్లబ్ లో సంఖ్యాబలాన్ని చూపించుకొని పదవులు పొంది వాటిని అనుభవిస్తున్నది ఎవరు.? ఈరోజు రాజకీయ పార్టీలకు అనుబంధాల గురించి మాట్లాడుతున్నారు. ఈ వ్యవస్థను పార్టీలకు అనుబంధంగా తీసుకుపోయిందెవరు.? గ్రామీణ విలేకరుల సంఖ్య బలాన్ని చూపించి పదవులు పొంది వాటిని అనుభవిస్తున్నది ఎవరు.? మాదే అతి పెద్ద సంఘం అని చెప్పుకుంటున్న ఓ సంఘానికి నాయకత్వం వహిస్తున్న వ్యక్తి ఈరోజు రాజకీయాల్లో లేరా.? జాతీయ కౌన్సిల్ సభ్యునిగా పనిచేస్తున్నారు కదా. అది రాజకీయం కాదా అని ప్రశ్నించారు. ఈరోజు గ్రామీణ ప్రాంతాల్లో ప్రెస్ క్లబ్ లు ఏర్పాటు చేసుకుంటే ఇది ఆ పార్టీకి అనుబంధం ఈ పార్టీకి అనుబంధం అనడంలోని ఔచిత్యం ఏమిటని అన్నారు. ప్రభుత్వాలకు గౌరవ సలహాదారులుగా పనిచేస్తున్న జర్నలిస్టులు ఆ పార్టీల కండువాలు వేసుకున్నారా.? సంఘాల నాయకులు ప్రెస్ క్లబ్ ల నాయకులు అధికారంలో ఉన్న పార్టీ నాయకుల వద్దకు వెళ్లడం సమస్యలు విన్నవించడం సహజం. ఇక్కడ ఉన్న సభ్యులు ఎవరు రాజకీయ పార్టీలో సభ్యత్వాలు తీసుకొని పూర్తి కాలం పనిచేసే వారు కాదు కదా. ఏ రాజకీయ పార్టీ నాయకుడైన అధికారంలో ఉన్నా లేకున్నా వారి వార్తలు రాస్తూనే ఉంటారు. అది వారి లక్షణం, అది వారి వృత్తి ధర్మం అని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో జర్నలిస్టు యూనియన్ ప్రత్యేక తెలంగాణలో జర్నలిస్ట్ యూనియన్ పని చేసిన చేస్తున్న విధానాన్ని పూసగుచ్చినట్లు వివరించారు. రాష్ట్రంలో పనిచేస్తున్న యూనియన్ల పనితీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మోత్కూరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొడారి మల్లేష్, సహాయ కార్యదర్శి మాదరబోయిన కిషన్, కోశాధికారి గడిపల్లి అజయ్ కుమార్, అశోకన్, వాసు, రాజ్ కుమార్, కాసర్ల శంకర్, లక్ష్మణ్, స్వామి, రవీందర్, శ్రావణ్ డబ్ల్యూ జే ఐ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాదూరి కరుణాకర్, తెలంగాణ న్యూస్ ప్రసాద్ లను శాలువాలతో సత్కరించి సన్మానించారు.



## బ్రోమాంటిక్ స్టోరీతో వస్తున్న సంపూర్ణేష్ బాబు 'సోదరా'

వైవిధ్యమైన సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తూ, హీరోగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న సంపూర్ణేష్ బాబు ఈసారి అన్నదమ్ముల అనుబంధాన్ని కథాంశంగా తీసుకుని "సోదరా" అనే ఎంటర్టైనర్‌తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. ఈ చిత్రంలో సంపూర్ణేష్ బాబుతో పాటు సంజోష్ కూడా కీలక పాత్రలో కనిపించనున్నాడు. సంపూర్ణేష్ బాబు, సంజోష్, ప్రాచీ బంసాల్, ఆరతి గుప్తా హీరో హీరోయిన్లుగా నటిస్తున్న ఈ సినిమా, చిత్రీకరణ పూర్తి చేసుకుని, పోస్ట్-ప్రొడక్షన్ పనులను వేగంగా జరుపుకుంటూ ఏప్రిల్ 11, 2025న వేసవి సీజన్‌లో థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. మన్ మోహన్ మేనంపల్లి దర్శకత్వంలో, క్యాన్ ఎంటర్టైన్‌మెంట్స్ బ్యానర్‌పై చంద్ర చగంలా నిర్మిస్తున్న ఈ చిత్రం అన్నదమ్ముల బంధాన్ని వెండితెరపై ఆవిష్కరించనుంది. దర్శకుడు మాట్లాడుతూ.. "అన్నదమ్ముల బంధం గురించి ప్రతి ఒక్కరికీ తెలిసిన విషయమే. ఈ సినిమా ఆ బంధాన్ని అద్భుతంగా చూపిస్తుంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్ మరియు నాలుగు పాటలు ప్రేక్షకుల నుండి సానుకూల స్పందన పొందాయి. తెలుగు సినిమాల్లో సోదరుల అనుబంధాన్ని ప్రతిబింబించేలా ఈ చిత్రం రూపొందింది. ఈ వేసవిలో 'సోదరా' ప్రేక్షకులను ఖచ్చితంగా అలరిస్తుందని నమ్ముతున్నాం," అని అన్నారు. నిర్మాత చంద్ర చగంలా మాట్లాడుతూ, "సంపూర్ణేష్ బాబు నుండి ప్రేక్షకులు ఆశించే ఎంటర్టైన్‌మెంట్‌తో పాటు, ఆయనలోని కొత్త కోణాన్ని ఈ సినిమాలో చూస్తారు. ఈ చిత్రం విజయం సాధిస్తుందనే ఆశాభావం ఉంది," అని తెలిపారు. "సోదరా" ఈ వేసవిలో అన్నదమ్ముల బంధాన్ని ఆవిష్కరిస్తూ, ప్రేక్షకులకు ఎంటర్టైన్‌మెంట్‌తో కూడిన కొత్త అనుభవాన్ని అందించనుంది. ఏప్రిల్ 11న థియేటర్లలో ఈ చిత్రాన్ని ఆదరించాలని చిత్ర బృందం కోరుతోంది.




## రామ్ చరణ్ ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్..
## బర్త్ డే స్పెషల్ అప్‌డేట్ వచ్చేసింది!

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రస్తుతం ఆర్సీ16 మూవీతో బిజీగా ఉన్నారు. ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు డైరెక్షన్‌లో వస్తోన్న ఈ చిత్రంపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ నేపథ్యంలో మేకర్స్ అభిమానులకు అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చారు. ఈనెల 27న రామ్ చరణ్ పుట్టినరోజు కావడంతో ఆర్సీ16 సంబంధించిన క్రేజీ అప్‌డేట్ ఇ?చ్చారు. చెర్రీ బర్త్ డే స్పెషల్‌గా ఈ మూవీ టైటిల్‌తో పాటు ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేస్తామని ప్రకటించారు. గురువారం ఉదయం 9 గంటల 9 నిమిషాలకు రిలీజ్ చేయనున్నట్లు ట్విటర్ స్పెషల్ పోస్టర్‌ను పంచుకున్నారు. దీంతో చెర్రీ అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. కాగా.. ఈ సినిమాను స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రంలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతికి ఈ చిత్రం విడుదలయ్యే అవకాశం ఉంది.




## చిరంజీవి పాత్రను పరిచయం చేసిన అనిల్ రావిపూడి

అనిల్ రావిపూడి అంటేనే హాస్యానికి, విజయానికి చిరునామా. ఈ ఏడాది సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో మామూలు సక్సెస్ అందుకోలేదు. ఎవరూ ఊహించనంతగా బ్లాక్‌బస్టర్ హిట్టు కొట్టాడు. ఈ సంతోషంలో వచ్చే ఏడాది సంక్రాంతికి వస్తున్నామని మాటిచ్చేశాడు. కాకపోతే ఈసారి వెంకీమామతో కాదు.. చిరంజీవితో! ఇందుకోసం వైజాగ్ వెళ్లి సినిమా కథ సిద్ధం చేసుకున్నాడు. గ్యాంగ్ లీడర్, రౌడీ అల్లుడు, ఘరానా మొగుడు రేంజ్‌లో చిరంజీవిని చూస్తారని అభిమానులకు మాటిచ్చాడు. తాజాగా సోషల్ మీడియాలో ఈ సినిమా అప్‌డేట్ ఇచ్చాడు. 'కథ పూర్తయింది. చిరంజీవిగారికి ఫైనల్ స్క్రిప్ట్ చదివి వినిపించాను. నా కథలోని శంకర్ వరప్రసాద్ పాత్రను పరిచయం చేశాను. ఆయనకు చాలా బాగా నచ్చింది. ఇంకెందుకు లేటు.. త్వరలో ముహూర్తంతో చిరునవ్వుల పండగబొమ్మకు శ్రీకారం చుట్టేద్దాం' అని ఎక్స్(ట్విటర్)లో ట్వీట్ చేశాడు.

**చిరంజీవి ఒరిజినల్ పేరుతో..**

షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్టైన్‌మెంట్ పతాకాలపై ఈ సినిమా నిర్మితం కానుంది. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించనున్నాడు. ఇది చూసిన అభిమానులు ఉగాదికి ముందు ఎంత మంచి శుభవార్త చెప్పారు.. ఇంకో బ్లాక్‌బస్టర్ తథ్యం అని కామెంట్లు చేస్తున్నారు. ఇకపోతే చిరంజీవి అసలు పేరు శివశంకర వరప్రసాద్. ఇందులో శివ అనే పదాన్ని తీసేసి మిగతాది యథాతథంగా వాడేశారు. మెగాస్టార్ అసలు పేరును వాడేస్తున్న అనిల్ రావిపూడి సినిమాలో ఎలాంటి మ్యాజిక్ చేస్తాడో తెలియాలంటే వచ్చే సంక్రాంతిదాకా ఆగాల్సిందే!



## డ్రాగన్ బ్యూటీ ఆసక్తికర వ్యాఖ్యలు

సినీ ఇండస్ట్రీలో ప్రస్తుతం ఎక్కువగా వినిపిస్తున్న పేరు కయాదు లోహర్. ప్రదీప్ రంగనాథన్ హీరోగా వచ్చిన 'డ్రాగన్' చిత్రంతో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారింది. చిత్ర పరిశ్రమలోకి 2021లోనే ఎంట్రీ ఇచ్చినా.. ఈ తమిళంలో తొలిసారిగా నటించిన చిత్రమే కయాదుకు మంచి గుర్తింపును తీసుకువచ్చింది. ప్రస్తుతం తమిళంలోనే అథర్వ సినిమాలో నటిస్తున్నది. ఈ క్రమంలో ఇంటర్వ్యూలో కయాదు ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. తాను దిగువ మధ్య తరగతి కుటుంబానికి చెందిన అమ్మాయినని.. అందరూ కలలను సాకారం చేసుకోవడం కష్టమని చెప్పింది. తాను రాణించి.. లక్ష్యాన్ని సాధించాలని కలలు కంటున్న అమ్మాయిలకు మార్గం సుగమం చేయాలని అనుకుంటున్నానని చెప్పింది. డ్రాగన్‌కు ముందు కయాదు అంటే ఎక్కువ మందికి తెలియదని.. ప్రస్తుతం సినిమాలోని తన పాత్రను ఇష్టపడుతున్నారని.. ఇప్పటికీ తనను కయాదు లోహర్‌గానే గుర్తిస్తారని చెప్పింది. ఇది సాధించడం చాలా కష్టమని.. ఈ ప్రేమను పొందడం తన అదృష్టమని తెలిపింది. దర్శకులు, నిర్మాతలు నాలోని ప్రతిభను గుర్తిస్తున్నారని.. తాను ఎప్పుడు కలలు కనే ప్రాజెక్టులు వస్తున్నాయని చెప్పుకొచ్చింది. కాలేజీలో చదువుతున్న సమయంలో టైమ్ ఫ్రెష్ ఫేస్ సీజన్-12లో పాల్గొనాలని తల్లి సూచించిందని.. వేసవి సెలవుల సీజన్ కావడంతో పాల్గొని గెలిచానని చెప్పింది. ఒప్పుడే ఓ కాస్టింగ్ డైరెక్టర్ యాడ్ కోసం తనను సంప్రదించాదని.. ఆ తర్వాత తొలిసారిగా కన్నడంలో ముగిల్‌పేటలో హీరోయిన్‌గా నటించే ఛాన్స్ వచ్చిందని పేర్కొంది. తనకు ఐదారు సంవత్సరాల వయసు ఉన్న సమయంలో వేదిక చయ్య చయ్య సాంగ్‌కి వేదికపై డ్యాన్స్ చేశానని.. తనకు ఆ సమయంలో కలిగిన ఆనందం ఇప్పటికీ గుర్తుంది అని వివరించింది. మాధురి దీక్షిత్, శ్రీదేవిని అనుకరించే దాన్ని అని చెప్పింది. డ్రాగన్ మూవీలో పల్లవి పాత్ర తనకు మంచి పాత్ర అవుతుందని అశ్వత్ (మారిముత్తు) చెప్పారని.. మొదట ఈ పాత్ర కీర్తి (అనుపమ పోషించిన పాత్ర) కోసం తనను సంప్రదించి కథ చెప్పారని.. ఆ తర్వాత నెల రోజుల వరకు తిరిగి ఏం సమాచారం ఇవ్వకపోవడంతో తాను ప్రాజెక్టులో పని చేసే అవకాశం రాదని

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com